




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

శనివారం 19 జూలై 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8




# పాలమూరు ప్రాజెక్టులను అడ్డుకోవద్దు

- పదేళ్లలో కేసీఆర్ కట్టలేదు.. ఇప్పుడు మీరు అడ్డుపడడం న్యాయమా?
- రాయలసీమ ప్రాజెక్టును రద్దు చేసి ఉదారత ప్రదర్శించండి
- ఏపీ సీఎం చంద్రబాబుకు.. సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- విజ్ఞప్తులను వినకపోతే పోరాటానికి తానే నాయకత్వం వహిస్తానని వెల్లడి
- 2034 వరకు పాలమూరు బిడ్డే ముఖ్యమంత్రిగా ఉంటాడని ధీమా
- జటప్రోలులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన

**మహబూబ్‌నగర్**

'రెండు రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందాలనే మీ ఆలోచన నిజమైతే రోజుకు మూడు టీఎంసీల చొప్పున తరలించే రాయలసీమ ప్రాజెక్టును రద్దు చేసి ఉదారత ప్రదర్శించండి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. పాలమూరు–రంగారెడ్డి, డిండి, భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సహకరిస్తే, పాలమూరు బిడ్డలు మిమ్మల్ని గుర్తు చేసుకుంటారని పేర్కొన్నారు. శుక్రవారం సీఎం నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోలులో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం శ్రీమదన గోపాలస్వామి ఆలయంలో పూజలు చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. వడ్డీలేని రుణాలకు సంబంధించిన రూ.344 కోట్ల చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. సభలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును ఉద్దేశించి మాట్లాడుతూ.. "పాలమూరు–రంగారెడ్డి, డిండి తదితర ప్రాజెక్టులను అడ్డుకోకండి. నాడు పాలమూరు జిల్లాను దత్తత - మిగతా 2లో



## కాంగ్రెస్, ఆర్జేడీలకు సొంత కుటుంబాలే ముఖ్యం

- బిహార్‌లో ప్రధాని మోదీ
- బిహార్‌లో యూపీఏ కాలం నాటి ప్రతీకార రాజకీయాలకు తాము ముగింపు పలికాం
- రాష్ట్ర అభివృద్ధికి విరివిగా నిధులు కేటాయించడంతో మునుపెన్నడూ లేనంతగా ప్రగతిపథంలో ముందుకు పోతోంది



## కూటమి భేటీలకు మేమిక దూరం

- ఇండియా కూటమిలో లేము: కేజ్రీవాల్
- కూటమి కేవలం గత లోక్‌సభ ఎన్నికల దాకానే
- టీఎంసీ, డీఎంకే వంటి పార్టీలు మాకు మద్దతిస్తున్నందున పార్లమెంటులో వారితో అంశాలవారీగా సమన్వయాన్ని కొనసాగిస్తాం'



## మన జలాలు తాకట్టుపెట్టి భారత రాష్ట్ర సమితిపై నిందలా?

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మండిపడిన కేటీఆర్
- ఏపీ మంత్రి లోకేశ్‌ను తాను కలవలేదని వెల్లడి
- మంత్రుల ఫోన్లను సీఎం ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపణ

**ఖమ్మం**

బనకచర్లపై చర్చించాల్సి వస్తే ముఖ్యమంత్రుల భేటీకి వెళ్లనని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి.. దిల్లీకి వెళ్లి అదే చర్చలో పాల్గొన్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు సైతం ఎజెండాలో మొదటి అంశం అదే ఉందని చెబుతున్నారని.. తెలంగాణ జలాలు, ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెట్టి దొరికిపోవటంతోనే - మిగతా 2లో

## అమెరికా కల చెదురుతోంది!

- 80 శాతం తగ్గిన మన విద్యార్థులు
- యూరప్ దేశాలవైపు వారి చూపు
- ఏడాదిలోనే పరిస్థితులు తారుమారు





## 150 ఎంబీబీఎస్ సీట్లు గోవిందా!

- వరంగల్ ఫాదర్ కొలంబో మెడికల్ కాలేజీకి ఎన్ఎంసీ షాక్!
- ఈ ఏడాది ఎంబీబీఎస్ అడ్మిషన్లకు అనుమతి నిరాకరణ
- రెన్యువల్ కోసం లంచం ఇచ్చినట్లు సీబీఐ కేసుతో చర్యలు

# దారులే.. ఏరులై

- హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం..
- పొంగిపొర్లిన వాగులు.. నాలాలు
- రాజధానిలో స్తంభించిన ట్రాఫిక్
- అత్యధికంగా సంగారెడ్డి జిల్లా పుల్కల్‌లో 12.9 సెం.మీ.
- సికింద్రాబాద్ పికెట్‌లో 11.5 సెం.మీ.
- గోడ కూలి మహిళ దుర్మరణం



**హైదరాబాద్**

రాష్ట్రవ్యాప్తంగా వానలు దంచికొట్టాయి. ప్రధానంగా మధ్య తెలంగాణ జిల్లాలు అతలాకుతలమయ్యాయి. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి ప్రారంభమైన వర్షం రాత్రి వరకు కురుస్తూనే ఉంది. ప్రధానంగా హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో ఈ ఏడాదిలో రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోనే అత్యధికంగా సంగారెడ్డి జిల్లా పుల్కల్‌లో 12.9 సెంటీమీటర్లు కురిసింది. సికింద్రాబాద్ పరిధి మారేడుపల్లిలోని పికెట్ ప్రాంతంలో 11.5 సెం.మీ నమోదైంది. ఇంకా మేడ్చల్– మల్కాజిగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, జనగామ, పెద్దపల్లి, మెదక్, యాదాద్రి, సిద్దిపేట, నిర్మల్ తదితర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వాగులు, వంకలు, నాలాలు ఉప్పొంగాయి. ప్రధానంగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కురిసిన వర్షానికి జనం విలవిల్లాడారు. సాయంత్రం కార్యాలయాల నుంచి ఇళ్లకు బయలుదేరిన వారు రోడ్లపైనే నిలిచిపోయారు. పాఠశాలల వాహనాలు రోడ్లపైకి రావడంతో కూకట్‌పల్లి నుంచి ఎంజీబీఎస్ ప్రధాన రహదారి, ఉప్పల్ నుంచి బేగంపేట, రామంతాపూర్ నుంచి చాదర్‌ఘాట్, ఎల్బీనగర్ మార్గాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు ప్రధాన రహదారులు వాగుల్లా మారాయి. పెద్దఎత్తున జనం మెట్రో రైల్లో ప్రయాణించారు. నాలాలు పొంగిపొర్లడంతో లోతట్టు ప్రాంతాల్లో జనజీవనం స్తంభించింది. జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. హైడ్రా సిబ్బంది బాధితులను పడవల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆదిభట్ల ఠాణా పరిధిలోని నాదర్‌గుల్‌లో గోడ కూలి నల్గొండ జిల్లా నాయకులతండాకు చెందిన లక్ష్మి(35) మృతిచెందారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శనివారం నుంచి మంగళవారం వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. - మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నదని అనుమానం

- కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- కేసీఆర్ లాంటి చండాలమైన వ్యక్తిని తానెక్కడా చూడలేదు
- భార్యాభర్తలు బెడ్రూంలో మాట్లాడుకునే మాటలను కూడా ట్యాప్ చేసి విన్న ఘనుడు కేసీఆర్



**జనగామ**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాటి బీఆర్ఎస్ వారసత్వాన్ని స్వీకరించి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నదనే అనుమానం కలుగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ - మిగతా 2లో

# పాలమూరు ప్రాజెక్టులను అడ్డుకోవద్దు

-మొదటిపేజీ తరువాయి

తీసుకున్నట్లు చెప్పారు. బాధ్యతగా ఉండి, మమ్మల్ని బతకనివ్వండి. మా ప్రాజెక్టులను పూర్తి చేసుకోనివ్వండి. మా విజ్ఞప్తులను వినకపోతే పోరాటం చేసి సాధించుకునే శక్తి ఉంది. ఆ పోరాటానికి నాయకత్వం వహించే బాధ్యత నేనే తీసుకుంటా. మీరు సీఎంగా ఉన్నప్పుడే భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వచ్చాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పనులు ప్రారంభమయ్యాయి. భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్న పదేళ్లలో కేసీఆర్ కట్టలేదు, ఇప్పుడు మీరు అడ్డుకోవడం న్యాయమా" అని ప్రశ్నించారు.

**పదేళ్లు అధికారంలో ఉన్నా**
**ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయని కేసీఆర్**

"మా ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే కేసీఆర్‌కు దుఃఖమెందుకు వస్తుందో తెలియడం లేదు. వాళ్ల పాలనలో జరగని అభివృద్ధి మేము చేస్తుంటే దుఃఖం వస్తోందా? లేకపోతే వెనకబడిన పాలమూరు బిడ్డ పాలన చేస్తుంటే దుఃఖమొస్తోందా? 2009లో కేసీఆర్‌ను కరీంనగర్ ప్రజలు ఓడగొట్టేందుకు నిర్ణయించుకోగా.. ఆయన పాలమూరు నుంచి పోటీ చేస్తే ఇక్కడి వారు గెలిపించి పార్లమెంటుకు పంపించినా ఏమీ చేయలేదు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులకు జీవో నంబరు 98 అమలు చేసి న్యాయం చేస్తానని నమ్మించి మోసం చేశారు. మీ(కేసీఆర్) కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. గొర్రెలు, చేపల పథకాలను పెట్టి పేదలను ఎదగకుండా చేశారు. మేము అదే బీసీ వర్గాలకు చెందిన వారిని మంత్రిని, ఎమ్మెల్యేలను చేశాం. అంతర్జాతీయ స్థాయిలో 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేసి నిరుపేదలను ఐఏఎస్, ఐపీఎస్‌లు చేయాలనే ఆలోచన చేస్తున్నాం. ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగ, ఉపకులాలలకు దామాషా పద్ధతిలో ఉద్యోగాలు వచ్చేలా చేశాం. ఇలాంటివి చూడలేక దుఃఖం వస్తోందా? ఈ 2034 వరకు పాలమూరు బిడ్డే సీఎంగా ఉంటాడు.

జటప్రోలులో ఇంటిగ్రేటెడ్ పాఠశాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో పర్ణికారెడ్డి, యోగితారాణా, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వీర్లపల్లి శంకర్, డా.వంశీకృష్ణ, రాజేశ్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి

రెండేళ్లలో పాలమూరు–రంగారెడ్డి పూర్తి చేస్తాం

ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు ప్రాజెక్టులకు అన్యాయం జరిగింది. రాష్ట్రం వచ్చాకైనా పూర్తవుతాయని భావిస్తే భారత రాష్ట్ర సమితి పాలనలోని పదేళ్లలో ఏ ఒక్కటీ పూర్తి చేయలేదు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును కడితే కూలిపోయింది. ఇటీవల జూరాల ప్రాజెక్టు గేటు తాడు ఊడిపోతే రాద్ధాంతం చేశారు. వెంటనే బాధ్యతగా రూ.120 కోట్లతో వంతెన మంజూరు చేశాం. వచ్చే రెండేళ్లలో పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలు సహా ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. డిసెంబరు 9 కల్లా అన్ని ప్రాజెక్టులకు భూసేకరణ చేసి పరిహారం అందిస్తాం. పాలమూరు అభివృద్ధికి సహకరించాల్సిందిపోయి మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి కేసీఆర్‌కు సద్దులు మోస్తున్నారు. పాలమూరు గడ్డ అన్నం తిని మోసం చేస్తున్నారు.

**నాడు వరి వేస్తే ఉరి అన్నారు..**

నాడు వరి వేస్తే ఉరి అన్నారు.. అదే వరికి నేడు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. తెలంగాణ రైతులు 2.25 కోట్ల టన్నుల ధాన్యం పండించారు. 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. కేసీఆర్ చేసిన రుణమాఫీ నాలుగు విడతలుగా చేసినా అది వడ్డీకే పోయింది. తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతు భరోసాగా ఇచ్చాం.

**మహిళలకు అండగా..**

కేసీఆర్, కేటీఆర్‌లు సెల్ఫీలు దిగి, సెల్ఫ్ డబ్బా కొట్టుకున్నారు. సోలార్ లాంటి ప్రాజెక్టులను అంబానీ, అదానీలకు కట్టబెట్టారు. మా ప్రభుత్వం వచ్చాక మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సోలార్ యూనిట్లను మహిళలకు కేటాయించాం. ఆర్టీసీతో ఒప్పందం కుదిర్చి వెయ్యి బస్సులకు యజమానులను చేశాం. బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. శిల్పారామం పక్కన 150 స్టాళ్లు ఏర్పాటు చేయించాం. 118 దేశాల ప్రపంచ సుందరీమణులు వాటిని చూసి అబ్బురపడ్డారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం.

**బహిరంగ సభకు హాజరైన మహిళలు**

కేసీఆర్ ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి రావాలి

యువతకు ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు కల్పించాం. మా రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేనాటికి లక్ష ఉద్యోగాలు కల్పిస్తాం. విదేశాలకు వెళ్లి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. లక్ష ఉద్యోగాలు కల్పించాం. పాలమూరు అభివృద్ధి ఆగదు.. కేసీఆర్ ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి రావాలి, మేము చేసే మంచి పనుల గురించి వినాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, మేఘారెడ్డి, అనిరుధ్‌రెడ్డి, పర్ణికారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శంకర్, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా,సెర్ప్ సీఈవో దివ్య, కలెక్టర్ బదావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు హాస్టల్స్ పై ఫోకస్.. ప్రభుత్వం హాస్టల్స్ సంగతేంటీ

**హైదరాబాద్ :** ప్రైవేట్ హాస్టళ్లలో పరిస్థితి, వాటిలో విద్యార్థులు, ముఖ్యంగా అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో ఎప్పటి నుంచో చర్చ నడుస్తోంది. అయితే కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలకు చెందిన హాస్టళ్లలో విద్యార్థులు అత్యంత దయనీయమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లు ప్రత్యక్షంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన తెలంగాణ వుమన్ అండ్ చైల్డ్ కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద తనిఖీలు చేయడం వల్ల బట్టబయలయ్యాయి. తమ పిల్లలకు మెరుగైన విద్య అందించాలనే తపనతో లక్షల రుపాయాలు వెచ్చిస్తూ, సుదూర ప్రాంతాలకు చెందిన వారు సైతం కార్పొరేట్ విద్యా సంస్థలలో చేర్పిస్తున్నారు. కాని అందుకు తగిన విధంగా విద్యార్థులకు వసతులు కల్పించే విషయంలో యాజమాన్యాలు అనుసరిస్తున్న తీరు కల్లారా చూస్తే తప్ప తెలియదు. ప్రధానంగా ఈ విద్యా సంస్థల వైపు అధికారులు కన్నెత్తి చూడరు. లోపల ఏం జరుగుతుందో బయటికి తెలియకుండా జాగ్రత్త పడతారు. అవసరమైతే విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకునే విషయంలో వెనుకాడరనే విమర్శలున్నాయి. కనీసం తల్లిదండ్రులను కూడా లోపలికి అనుమతించకపోవడం. వారు ఏ పరిస్థితులో హాస్టళ్లో ఉంటున్నారు. ఎలా, ఏం తింటున్నారు.. అనే విషయాలపై బయటికి ఎవరు చెప్పినా, వారిని మానసిక వేధించడం, పనిష్మెంట్ కింద సస్పెండ్ చేయడం లాంటి దుర్మార్గపు పోకడలను అనుసరిసరిస్తున్నట్లు కమిషన్ చైర్ పర్సన్ పరిశీలనలో బయటపడ్డాయి. కాని వారిపై చర్యలు తీసుకునే ధైర్యం గత ప్రభుత్వాలు చేయలేదు. ఈ ప్రభుత్వమైనా ఆ దిశలో అడుగులు వేయాలని




కోరుకుంటున్నారు. అయితే ప్రైవేట్ హాస్టళ్లలో మాత్రమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ హాస్టళ్లను తనిఖీ చేయడం లేదని, అక్కడి పరిస్థితి, అక్కడ ఉన్న విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలనే ప్రశ్న ఉదయించడం సర్వసాధారణమే. కాని అందుకు ఆమె ధీటైన సమాధానం చెప్పారు. కేవలం ప్రైవేట్ సంస్థలు కాకుండా ప్రభుత్వ హాస్టళ్లు విజిట్ చేసిన సందర్భాలను గుర్తు చేస్తూ ఒక ఇంటర్వ్యూలో యాంకర్ అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు. అయితే వాటి పరిస్థితి లక్షలు పెట్టి చదివిస్తున్న హాస్టళ్లతో పోల్చడం సమంజసం కాదు. ప్రభుత్వ హాస్టళ్లలో పరిస్థితి అనుకున్న స్థాయిలో మెరుగ్గా లేకపోయినా, ప్రైవేట్ హాస్టళ్లలలో పరిస్థితి మరీ దయనీయంగా కనిపిస్తోంది. కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద విషయానికి వస్తే, ఒక ఉన్నతాశయంతో జెడ్పీటీసీగా ఎన్నికై రాజకీయాల్లోకి వచ్చిన ఆమె కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలుగా సేవలందిస్తు వస్తున్నారు. రాజకీయ ఉద్దండులు మాజీ మంత్రి ఎమ్మెస్సార్ శిష్యురాలిగా, దివంగత రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో మాట తప్పని, మడమ తిప్పని సిద్ధాంతాన్ని పునికిపుచ్చుకున్ననేరెళ్ల శారద వేసే ప్రతి అడుగుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మంత్రులు బలమైన ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు ఆమె ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ముక్కుసూటిగా మాట్లాడే తత్వం, అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించడంతో పాటు సమస్యలను ఆకలింపు చేసుకొని వాటి పరిష్కారానికి ఎంతదూరమైన వెళ్లేందుకు వెనుకాడని మనస్తత్వం వుమన్ కమిషన్ చైర్ పర్సన్ పదవిలో రాణించేందుకు దోహదపడింది. ఏ సమస్యనైనా చెప్పుకోలేక, లోలోపల కుమిలిపోతూ బాధ అనుభవిస్తున్న విద్యార్థినుల సమస్యలను పట్టించుకోవడం, తామున్నామన్న భరోసా కల్పించే విషయంలో ఒక బలమైన అడుగు పడిందని భావించవచ్చు. అయితే ఒకేసారి పూర్తిగా ప్రక్షాళన సాధ్యం కాకున్నా, అంచెలంచెలుగా మార్పుకు ఈ అడుగు శ్రీకారం కావాలని, ఇలాంటి ప్రయత్నానికి అందరి మద్దతు ఉంటేనే పరిస్థితులు మారుతాయని పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

## కిరిటీ డ్యాన్స్‌కు మంచి మార్కులు

**హైదరాబాద్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త, కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి కథానాయకుడిగా పరిచయమైన సినిమా 'జూనియర్'. శ్రీ లీల హీరోయిన్. జెనీలియా కీలక పాత్ర చేశారు. కన్నడ స్టార్ రవిచంద్రన్, రావు రమేష్ తదితరులు నటించిన ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ అయింది'జూనియర్' ప్రీమియర్ షోస్ చూసిన జనాలు అందరూ చెప్పే మాటలో కామన్ పాయింట్ ఒక్కటే... కిరీటి డ్యాన్సులు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ అంటే తనకు ఇష్టమని సినిమా విడుదలకు ముందు కిరీటి చెప్పారు. డ్యాన్సుల్లో తన ఫేవరెట్ హీరో స్టైల్ ఫాలో అయ్యారు కిరీటి. యాక్షన్ సీక్వెన్సులు కూడా బాగా చేశారని పేరు వచ్చింది. నటుడిగా, హీరోగా ఆయనకు మంచి డెబ్యూ అని టాక్ వచ్చిందికిరీటి రెడ్డి డ్యాన్సులకు మంచి మార్కులు పడ్డాయి కానీ సినిమాకు మాత్రం సూపర్ హిట్, యునానిమస్ పాజిటివ్ టాక్ రాలేదు. కమర్షియల్ టెంప్లేట్, రొటీన్ ఫార్ములా కథతో సాగే సినిమా అని ప్రీమియర్స్ చూసిన ఆడియన్స్ చెబుతున్నారు. 'జూనియర్' ఫస్టాఫ్ కమర్షియల్ అయితే సెకండాఫ్ అంతా ఎమోషనల్‌గా సాగిందట. ఎన్నో సినిమాల్లో చూసిన సన్నివేశాలు మళ్ళీ మళ్ళీ తెరపై వచ్చినట్టు ఉన్నాయని కొందరు విమర్శలు చేస్తున్నారు. విలన్ క్యారెక్టర్ వీక్ అని కూడా టాక్ వచ్చింది.రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ పాటల్లో 'వైరల్ వయ్యారి' కొన్నాళ్లు వినిపించడం గ్యారెంటీ. ఆల్రెడీ విడుదలైన లిరికల్ వీడియోలో స్టెప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కిరీటి, శ్రీ లీల పెయిర్ డ్యాన్స్ బాగా చేయడం కూడా కలిసి వచ్చింది. సినిమా చూసిన జనాలు కిరీటి గురించి మాట్లాడుతున్నారు తప్ప హిట్ అని మాత్రం అనడం లేదు. సోషల్ మీడియాలో టాక్ ఎలా ఉంది? ట్విట్టర్‌లో ఎవరెవరు ఎలా వేశారు? అనేది ఒక్కసారి చూడండి.

## వెలవెలబోతున్న సోషల్ మీడియా

**హైదరాబాద్ :** మీ కష్టం పగోడికి కూడా రావద్దు సీఎం సార్.. ఎంత పాపం ఇదీ.. మరీ ఇంత ఘోరమా.. దేన్నైతే ఆయుధంగా మలిచి బీఆర్ఎస్ ను గద్దెదించాడో అదే ఆయుధంతో ఇప్పుడు బీఆర్ఎస్ కొడుతుంటే పాపం రేవంత్ రెడ్డి ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు.. తట్టుకోలేకపోతున్నాడు. వేదికలపై ఇదే చెప్పుకొని బాధపడుతున్నాడు. సాధారణంగా అధికారంలో ఉంటే కొండంత బలం ఉంటుంది. ఆ బలంతో ఏమైనా చేయవచ్చు. ఈ కారు రేసింగ్ లో కేటీఆర్ ను జైలుకు పంపే సదావకాశం వచ్చినా రేవంత్ ఆ ధైర్యం చేయలేదు. ఎందుకంటే దాని వల్ల నష్టమే తప్ప లాభం లేదని స్వయంగా జైలుకెళ్లి సీఎం అయిన రేవంత్ కు విషయం బాగా తెలుసు. సానుభూతితో కేటీఆర్ తన ప్రభుత్వానికి ఎసరు పెడుతాడని తెలుసు. అందుకే కేసీఆర్, కేటీఆర్ ల విషయంలో రేవంత్ రెడ్డి ధైర్యంగా ముందడుగు వేయడం లేదు. ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వ్యూహకర్త ఐడియాలజీతో సోషల్ మీడియా ద్వారా యుద్ధం చేసి గెలిచాడు రేవంత్ రెడ్డి. కేసీఆర్ ను గద్దెదింపడంలో ఇదే సోషల్ మీడియా కాంగ్రెస్ కు పాశుపతాస్త్రమైంది. ఎంతలా అంటే.. ఇన్ని సంక్షేమ పథకాలు పంచే బదులు ఓ 30 యూట్యూబ్ చానెల్స్ ను, సోషల్ మీడియాలను పెట్టుకుంటే మేం గెలిచే వాల్లం అని స్వయంగా కేటీఆర్ అన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అందుకే ఓడిపోగానే కేసీఆర్ చేసిన మొదటి పని.. చిన్నా చితక జర్నలిస్టులందరినీ చేరదేరి వారితో సోషల్ మీడియా సైన్యాన్ని తయారు చేసి రేవంత్ రెడ్డి మీదకు వదిలారు. వారు తెలంగాణలో చీమ చిటుక్కుమన్నా.. రేవంత్ కు అంటగట్టి నానా యాగీ చేస్తున్నారు. ఎంత కంట్రోల్ చేద్దామన్నా ఇది రేవంత్ చేయి దాటిపోయింది. అప్పట్లో మహబూబ్ నగర్ లో రైతులపై అఘాయిత్యం కానీ.. హైడ్రా కూల్చివేతలు.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బుల్డోజర్ తవ్వకాలు ఇలా మొత్తం రేవంత్ ఇమేజ్ ను జాతీయ స్థాయిలో డ్యామేజ్ చేయించడంలో కేటీఆర్ సక్సెస్ అయ్యారు.

## దారులే.. ఏరులై

-మొదటిపేజీ తరువాయి

ఈదురు గాలులు కూడా వీస్తాయని పేర్కొంది. దక్షిణ కోస్తా.., దాని పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. 19, 20 తేదీలు: సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్– మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్.
20, 21 తేదీలు: పై జిల్లాలతో పాటు ములుగు, భద్రాద్రి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, వనపర్తి, జోగులాంబ గద్వాల, సూర్యాపేట, ఖమ్మం, జయశంకర్ జిల్లాల్లో వానలు కురుస్తాయని వాతావరణశాఖ పేర్కొంది.

**అధికారులకు సీఎం ఆదేశాలు**

హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, వాటర్ వర్క్స్, విద్యుత్, పోలీసు, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా బృందాలు, ఇతర విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజలు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నదని అనుమానం

-మొదటిపేజీ తరువాయి

సంచలన వ్యాఖ్యలు చేశారు. జనగామలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఆందోళన కలిగిస్తే, కాంగ్రెస్ సర్కారు కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు తెలుస్తోందని ఆరోపించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఫోన్‌ను కూడా నాడు ట్యాప్ చేశారని, ఆయనెట్లా కేసీఆర్‌ను కాపాడుతారని ప్రశ్నించారు. కేసీఆర్ లాంటి చండాలమైన వ్యక్తిని తానెక్కడా చూడలేదన్నారు. భార్యాభర్తలు బెడ్రూంలో మాట్లాడుకునే మాటలను కూడా ట్యాప్ చేసి విన్న ఘనుడు కేసీఆర్ అని సంజయ్ దుయ్యబట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీజేపీ స్టాండ్ వెరీ క్లియర్‌గా ఉందని, వందశాతం వర్తింపజేస్తే, కేంద్రాన్ని ఒప్పించి బిల్లును ఆమోదింపజేసే బాధ్యత తీసుకుంటామన్నారు. 51 శాతం జనాభా ఉన్న బీసీలకు ఇప్పటికే మోదీ ప్రభుత్వం 27 శాతం రిజర్వేషన్లను అందిస్తోందని, మరి కాంగ్రెస్ ఒరగబెట్టిందేంటని నిలదీశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చితే ఒప్పుకునే ప్రసక్తే లేదన్నారు. బనకచర్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగనివ్వబోమని, అన్ని అంశాలపై కేంద్రం కమిటీ వేస్తున్నట్లు ప్రకటించిందని సంజయ్ చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచార కర్తలుగా బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లు మాజీ సర్పంచులే ముందుండి పనిచేస్తారన్నారు.

## మన జలాలు తాకట్టుపెట్టి భారత రాష్ట్ర సమితిపై నిందలా?

-మొదటిపేజీ తరువాయి

రేవంత్‌రెడ్డి భారత రాష్ట్ర సమితి నాయకులపై వదంతులు వ్యాప్తి చేస్తున్నారని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో శుక్రవారం పర్యటించిన కేటీఆర్ తొలుత సీపీఐ జాతీయ నాయకుడు పువ్వాడ నాగేశ్వరరావును కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'నేను జీవితంలో సిగరెట్ కూడా తాగలేదు. యువత మత్తుపదార్థాలకు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగాలకు దూరంగా ఉండాలి. ఆయన మాటలు రాష్ట్ర ప్రజల ప్రశాంతతకు హానికరం. గత 20 నెలల్లో కేసీఆర్ జపం చేయటం, రాజకీయాలు తప్ప రేవంత్ ప్రజలకు చేసిందేమీ లేదు. మాపై టన్నుల కొద్దీ కేసులు పెట్టినా.. గుండుపిన్నంత ఆధారాలూ చూపలేదు. సీఎంకు రచ్చ తెలుసుకాని చర్చ తెలియదు. దుబాయ్‌లో ఎవరో మరణిస్తే నాకు అంటగట్టడం ఏమిటి? డ్రగ్స్ అంశంపై 2021లో ఆధారాలు లేకున్నా మాట్లాడుతున్నారని కోర్టుకు వెళ్తే ఇంజంక్షన్ ఆర్డర్ ఇచ్చారు.. దాన్ని స్టే అంటున్నారు.

**సీఎం సోదరుల భూదందాలు బయటపెడతాం..**

అర్ధరాత్రి నేను లోకేశ్‌ను కలవలేదు.. అయినా పక్క రాష్ట్రం మంత్రి, తమ్ముడు లాంటి వ్యక్తిని కలిస్తే తప్పేంటి? రేవంత్‌రెడ్డి సోదరుల భూ దందాలు బయటపెడతాం. కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టులో రూ.4వేల కోట్ల కాంట్రాక్ట్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించారు. తన కుర్చీకి ఎసరు తెస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టితోపాటు మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వేల మంది ఫోన్లను సీఎం రేవంత్‌రెడ్డి ట్యాప్ చేస్తున్నారు. గోదావరి నికర జలాల్లో 968 టీఎంసీలు, మిగులు జలాల్లో 1,950 టీఎంసీలు ఇచ్చి తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ చేసిన ఫిర్యాదులను ఉపసంహరించుకుంటే రాష్ట్రానికి న్యాయం జరుగుతుంది. కానీ అవేవి లేకుండానే గురుదక్షిణగా ఇస్తున్న బనకచర్లను వ్యతిరేకిస్తున్నాం. మంత్రివర్గంలో బీసీలకు 42 శాతం పదవులు ఇవ్వాలి. కేంద్రం పరిధిలోని రిజర్వేషన్లపై నాటకాలు మానుకోవాలి' అని కేటీఆర్ అన్నారు. సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, సత్యవతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## 150 ఎంబీబీఎస్ సీట్లు గోవిందా!



హైదరాబాద్

రెన్యువల్ కోసం లంచం ఇచ్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వరంగల్‌లోని ఫాదర్ కొలంబో మెడికల్ కాలేజీ (ఎఫ్‌సీఐఎంఎస్)కి ఈ సంవత్సరం ఎంబీబీఎస్ అడ్మిషన్లలో షాక్ తగిలింది. త్వరలో ప్రారంభం కానున్న ఎంబీబీఎస్ అడ్మిషన్ల జాబితా నుంచి ఈ కళాశాలను జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) తొలగించింది. ఈ కాలేజీలో ఉన్న 150 ఎంబీబీఎస్ సీట్లను రెన్యువల్ చేయలేదు. దీంతో రాష్ట్రంలో ఈసారి 150 ఎంబీబీఎస్ సీట్లు తగ్గనున్నాయి. వైద్య కళాశాల రెన్యువల్ కోసం రూ.66 లక్షలు లంచంగా ఇచ్చినట్లు సీబీఐ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగాసీబీఐ నమోదుచేసిన కేసుల ఆధారంగా మొత్తం 3,000 మెడికల్ సీట్లను ఎన్ఎంసీ ఈసారి రెన్యువల్ చేయలేదు. అందులో తెలంగాణ నుంచి ఎఫ్‌సీఐఎంఎస్ ఒక్కటే ఉంది. రెన్యూవల్ కోసం అడ్డదారులు: ఎఫ్‌సీఐఎంఎస్ 2023లోనే ప్రారంభమైంది. ఈ కళాశాలకు ట్రస్టీగా ఉన్న ఫాదర్ జోసఫ్ కొమ్మారెడ్డి.. కళాశాల రెన్యువల్ కోసం అక్రమాలకు పాల్పడినట్లు సీబీఐ గుర్తించింది. నకిలీ బోధకులు, అద్దె రోగులతో కళాశాల పరిధిలోని బోధనాసుపత్రిని నింపి అప్పటి అధికారులను మేనేజ్ చేశారని ఆరోపణలు ఉన్నాయి. డాక్టర్ బి.హరిప్రసాద్ (కదిరి, ఏపీ), డాక్టర్ అంకం రాంబాబు (హైదరాబాద్), డాక్టర్ కృష్ణ కిషోర్ (విశాఖపట్నం) ద్వారా రెండు విడతల్లో రూ.66 లక్షలను ఎంసీఐ అధికారులకు లంచంగా ఇచ్చినట్లు సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది.

# కూటమి భేటీలకు మేమిక దూరం

**న్యూఢిల్లీ**

వర్షాకాల పార్లమెంట్ సమావేశాల ముందు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి భారీ షాక్ తగిలింది. ఈ నెల 21 నుంచి మొదలయ్యే వర్షాకాల సమావేశాల్లో మోదీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై ఇండియా పక్షాలు ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ భేటీకి, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే శనివారం ఏర్పాటు చేసిన భేటీకి దూరంగా ఉండనున్నట్టు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది.

"ఇండియా కూటమి నుంచి బయటకు వచ్చామని మా పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఆ కూటమి కేవలం గత లోక్‌సభ ఎన్నికల దాకానేనని కూడా ఆయన అప్పుడే చెప్పారు. కనుక ఇండియా కూటమిలో ఆప్ ఇంకెంత మాత్రమూ భాగం కాదు. టీఎంసీ, డీఎంకే వంటి పార్టీలు మాకు మద్దతిస్తున్నందున పార్లమెంటులో వారితో అంశాలవారీగా సమన్వయాన్ని కొనసాగిస్తాం' అని ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ తెలిపారు. బిహార్, యూపీ, పూర్వాంచల్‌లో బుల్డోజర్ రాజ్యం, ఢిల్లీలో పేదల ఇళ్ల కూల్చివేతలపై కేంద్రాన్ని ఆప్ నిలదీస్తుందన్నారు.

**కూటమి బలహీనం**

గత లోక్‌సభ ఎన్నికల అనంతరం హరియాణా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరిగా పోటీ చేసింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుంటుందని భావించినా సీట్ల పంపకాల్లో విభేదాలతో అది జరగలేదు. ఆ తర్వాత పంజాబ్, గుజరాత్ ఉప ఎన్నికల్లో కూడా ఆప్ ఒంటరిగానే పోటీ చేసింది. గుజరాత్‌లో విశావదర్ ఉప ఎన్నికల్లో ఆప్ విజ యం తర్వాత కేజ్రీ వాల్ మాట్లాడుతూ, ఇండియా కూటమి కేవలం గతేడాది లోక్‌సభ ఎన్నికలకు ఉద్దేశించినది మాత్రమే నన్నారు. "ప్రస్తుతం కాంగ్రెస్‌తో పొత్తు లేదు. బిహార్ సహా అన్ని ఎన్నికల్లోనూ ఆప్ ఒంటరిగా పోటీ చేస్తుంది" అని ప్రకటించారు. దానిపై పార్టీ తాజాగా మరింత స్పష్టత ఇచ్చింది. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయిలో విపక్షాల స్వరం నానాటికీ మరింత బలహీనపడుతోందనే అభిప్రాయం వినిపిస్తోంది. ఆప్‌కు ప్రస్తుతం లోక్‌సభలో 3, రాజ్యసభలో 8 మంది ఎంపీలున్నారు. ఇండియా కూటమి నుంచి ఆ పార్టీ బయటకు రావడం విపక్ష ఐక్యతకు పెద్ద దెబ్బే కానుంది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, పాక్‌తో కాల్పుల విరమణలో అమెరికా జోక్యం, మనపై ఆ దేశ సుంకాలు, బిహార్‌లో ఈసీ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి పలు అంశాలపై వర్షాకాల సమావేశాల్లో కేంద్రాన్ని ఇరుకున పెట్టాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఇలాంటి సమయంలో కీలక బిల్లులపై ఓటింగ్ జరిగే పక్షంలో ఆప్ లేకపోవడం ఇండియా కూటమికి సంఖ్యాపరంగా ఇబ్బందిగా మారనుంది.

# అమెరికా కల చెదురుతోంది..!

ముదురు పాకాన పడుతున్న అమెరికా వీసా సంక్షోభం భారతీయ విద్యార్థుల పాలిట పిడుగుపాటుగా మారుతోంది. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన నాటినుంచీ విద్యార్థి వీసాలపై నానారకాల ఆంక్షలు విధిస్తుండటంతో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలోకి అన్న చందంగా తయారవుతోంది. దాంతో పై చదువుల నిమిత్తం అగ్ర రాజ్యానికి వెళ్లే మనవాళ్ల సంఖ్యలో ఈ ఏడాది ఏకంగా 70 నుంచి 80 శాతం తగ్గుదల నమోదైందని హైదరాబాద్‌కు చెందిన పలు ఎడ్యుకేషన్ కన్సల్టెంట్లు ఆందోళన వెలిబుచ్చారు. వీసా అపాయింట్‌మెంట్లను ఉన్నట్టుండి ఫ్రీజ్ చేయడం, వీసా దరఖాస్తుల తిరస్కరణల సంఖ్య విపరీతంగా పెరిగిపోతుండటం వంటివి కూడా ఇందుకు కారణంగా నిలుస్తున్నట్టు వారు వివరించారు. "మామూలుగానైతే ఏటా ఈ సమయానికల్లా విద్యార్థులు వీసా ఇంటర్వ్యూలు పూర్తి చేసుకుని, అమెరికా వెళ్లే ఏర్పాట్లలో తలమునకలుగా ఉంటారు. ఈసారి మాత్రం మేమింకా వీసా స్లాట్లు అందుబాటులోకి వచ్చాయా అని రోజూ ఎంబసీ పోర్టల్‌ను చెక్ చేసుకునే దశలోనే ఉన్నాం! ఇంత దారుణ గత కొన్నేళ్లలో ఎన్నడూ లేదు" అంటూ వాపోయారు.

ఇది చాలదన్నట్టు ఈసారి వీసా స్లాట్లను అమెరికా ఎంబసీలు దశలవారీగా విడుదల చేస్తున్నాయి. చెప్పా పెట్టకుండా ఉన్నట్టుండి కొత్త నిబంధనలు తెచ్చేస్తున్నాయి. ఇలాంటి ఆకస్మిక నిర్ణయాలు మొత్తం వీసా ప్రక్రియపై విద్యార్థుల్లో టెన్షన్ పెంచేస్తున్నాయి. అంతేకాదు. ఎలాగోలా వీసా స్లాట్లు బుక్కయినా, స్లాట్ దొరికిందంటూ విద్యార్థులకు కన్ఫర్మేషన్ రావడం లేదు. కొత్తగా అప్‌డేట్ చేసిన స్లాట్ సిస్టంను ఎంబసీలు ప్రయోగాత్మకంగా పరిశీలిస్తుండటమే ఇందుకు కారణం కావచ్చని కన్సల్టెంట్లు అంటున్నారు. కానీ ఈ పరిణామం విద్యార్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి లోను చేస్తోంది. "మరికొద్ది రోజుల్లో గనక వీసా స్లాట్లను విడుదల చేయకపోతే వేలాది మంది భారత విద్యార్థుల అమెరికా చదువుల కల కల్లగా మిగిలిపోనుంది. వాళ్లు తీవ్ర ఆందోళనతో రోజూ ఫోన్ల మీద ఫోన్లు చేస్తున్నారు" అని ఓ కన్సల్టెంటు ఆవేదన వెలిబుచ్చారు. హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ మాత్రం వీసా స్లాట్ల ప్రక్రియ పునఃప్రారంభమైందని, అపాయింట్‌మెంట్ల కోసం విద్యార్థులు తరచూ వెబ్‌సైట్లో చూస్తుండాలని సూచించారు. గతేడాది రికార్డు స్థాయిలో ఏకంగా 3.3 లక్షల మందికి పైగా భారత విద్యార్థులు పై చదువుల నిమిత్తం అమెరికా వెళ్లారు. ఈ విషయంలో చైనాను అధిగమించి భారత్ తొలి స్థానంలో నిలిచింది కూడా! కానీ ట్రంప్ రాకతో పరిస్థితులు పూర్తిగా తారుమారయ్యాయి. 2024 జనవరి నాటికి 11.6 లక్షలకు పైగా భారత విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులు చదువుతున్నట్టు విదేశాంగ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. యూరప్ దేశాలకు వెళ్తున్న మన విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది.

**ఇతర దేశాలే ముద్దు**

అమెరికా వీసా కోసం అష్టకష్టాలు పడేకంటే ఇతర దేశాలను చూసుకోవడమే మేలని భారత విద్యార్థుల్లో అత్యధికులు భావిస్తున్నారు. "అమెరికా కలలను నిజం చేసుకునే ప్రయత్నంలో ఇప్పటికే ఏడాది వృథా చేసుకున్నా. ఇంకా దానిమీదే ఆశలు పెట్టుకుని మరో ఏడాది కూడా కోల్పోవడానికి సిద్ధంగా లేను. నాలాంటి ఎంతోమంది విద్యార్థుల అమెరికా కలలకు నా ఉద్దేశంలోనైతే ముగింపు కార్డు పడ్డట్టే" అని 23 ఏళ్ల ఓ ఆశావహ విద్యార్థి చెప్పుకొచ్చాడు. ఇప్పుడతను ఆటోమోటివ్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ చేసేందుకు జర్మనీ వెళ్లే ప్రయత్నంలో ఉన్నాడు.

**214(బి)తోనే సమస్య!**

గత మార్చిలోనే వీసా స్లాట్లు బుక్ చేసుకుని ఎట్టకేలకు ఇంటర్వ్యూ దాకా వెళ్తున్న భారత విద్యార్థుల్లో అత్యధికులకు ఎంబసీ నుంచి మొండిచెయ్యే ఎదురవుతోంది! ఈ పరిణామంపై కన్సల్టెంట్లే విస్తుపోతున్నారు. మంచి అకడమిక్, సోషల్ మీడియా రికార్డు తదితరాలుండి, గతేడాది దాకా అనాయాసంగా వీసాలు లభించిన ప్రొఫైళ్లను ఈసారి నిర్ద్వంద్వంగా తిరస్కరించేస్తున్నారు. అమెరికా ఇమిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్‌లోని 214(బి) సెక్షనే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. చదువు పూర్తయ్యాక మాతృదేశానికి కచ్చితంగా తిరిగి వెళ్తామన్న నమ్మకాన్ని ఎంబసీ అధికారులకు మనవాళ్లు కల్పించలేకపోతున్నారు. "ఈ నిబంధనలు కొత్తవేమీ కాదు. ఏళ్లుగా ఉన్నవే. కానీ వాటిని ఈ ఏడాదే తొలిసారి అమలు చేస్తున్నారు" అని డాలస్‌లో ఇమిగ్రేషన్ కన్సల్టింగ్ సంస్థ నడుపుతున్న రవి లోతుమల్ల వివరించారు.

# అడుగు దూరంలో ట్రేడ్ డీల్

%భారత్–యూఎస్ వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు అడుగు దూరంలోనే ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. వైట్‌హౌజ్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ.. భారత్‌తో ఒప్పందానికి తాము చాలా దగ్గరగా ఉన్నామని చెప్పారు. బ్రాడ్ కాస్టర్ రియల్ అమెరికాస్ వాయిస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాబోయే వాణిజ్య ఒప్పందాల గురించి అడిగినప్పుడు భారత్‌తో ఒప్పందం త్వరలో కొలిక్కి వస్తుందని తెలిపారు. భారీ సుంకాలు అమల్లోకి రాకముందే ఒక ఒప్పందానికి రావాలనే లక్ష్యంతో భారత్, అమెరికా కొన్ని నెలలుగా తీవ్ర చర్చలు జరుపుతున్నాయి. విస్తృత వాణిజ్య విధానంలో భాగంగా ఏప్రిల్ 2న భారత వస్తువులపై 27 శాతం సుంకాలను ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలుత జులై 9 వరకు సుంకాలను నిలిపివేయగా, ఆ తర్వాత అమెరికా ఆగస్టు 1 వరకు గడువును పొడిగించింది.

**యూఎస్‌లో ప్రత్యేక బృందం**

ఈ ఒప్పందంపై చర్చల కోసం భారత ప్రతినిధి బృందం అమెరికాలో ఉందని భారత ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ తెలిపింది. గత నెలలో భారత అధికారుల బృందం మరో దఫా చర్చల కోసం వాషింగ్టన్ పర్యటనను పొడిగించడంతో ఈ ఒప్పందంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ఈ డీల్‌పై ఇరు పక్షాలు ఆశావహంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా యూఎస్ ఉత్పత్తులు కొన్ని భారత మార్కెట్‌లోకి ప్రవేశించబోతున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు.

**ఇండోనేషియా తరహాలోనే?**



ఇండోనేషియాతో ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందం తరహాలోనే భారత్‌తో ఒప్పందం ఉండవచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇరు వర్గాల మధ్య చర్చలు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. అయితే, భారత్ డెడ్ లైన్ల ఆధారంగా మరిన్ని చర్చలు జరపదని, జాతీయ ప్రయోజనాలకు ఉపయోగపడే ఒప్పందాలను మాత్రమే చేసుకుంటుందని ఆయన ఇటీవల చెప్పారు. ఇప్పటివరకు ద్వైపాక్షిక వాణిజ్యం 190 బిలియన్ డాలర్లకు చేరుకోవడంతో అమెరికా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. ఈ సంఖ్యను రెట్టింపు చేసి 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని ట్రంప్, మోదీ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు.

# ఆ కాన్సర్ట్‌తో లైఫ్ మారిపోయింది... లవర్‌తో అడ్డంగా దొరికిపోయిన భర్త

**ముంబై :** ఆటల పోటీలు జరుగుతున్నప్పుడు.. మ్యూజిక్ కాన్సర్ట్‌లు జరుగుతున్నప్పుడు మైమరిపోయే జంటల్ని చూపించడం సహజం. ఇలా చూపించినప్పుడు ఆ జంటలు సంతోషపడతాయి. కానీ ఒక్కో సారి అవి వారి జీవితాలను తలకిందులు చేస్తాయి. ఇలాంటిదే ఒకటి అమెరికాలోని మసాచుసెట్స్‌లోని బోస్టన్‌లో గిల్లెట్ స్టేడియంలో జరిగిన కోల్డ్‌ప్లే కన్సర్ట్ లో చోటు చేసుకుంది. కన్సర్ట్ సందర్భంగా స్టేడియం జంబోట్రాన్‌లో "కిస్ క్యామ్" సెగ్మెంట్ సమయంలో, ప్రేక్షకులలో ఉన్న జంటలపై కెమెరా ఫోకస్ చేస్తుంది. ఇలా ఓ జంటపై ఫోకస్ చేసింది. కోల్డ్‌ప్లే కాన్సర్ట్ జోరుగా సాగుతున్న సమయంలో వయసులో కాస్త పెద్దగా ఉన్న జంట మైమరిచి పోయి ఆస్వాదిస్తున్నారు. లైటింగ్ వేసేవాళ్లు..కెమెరామెన్ ఒక్క సారి ఆ జంటకు హైలెట్ చేశారు. తమను లైవ్ లో చూపిస్తున్నారని తెలియగానే ఆ లవర్ ఒక్క సారిగా కిందకు వంగి ఎవరికీ కనిపించకుండా వెళ్లిపోయాడు. అక్కడే అసలు విషయం బయటపడింది. వారిద్దరూ భార్యా భర్తలు లేదా .. లవర్స్ కాదని.. ఇల్లీగల్ వ్యవహారంలో ఉన్న వాళ్లని గుర్తించారు.

## కాంగ్రెస్, ఆర్జేడీలకు సొంత కుటుంబాలే ముఖ్యం

**మోతిహారీ (బిహార్)**

పేదలు, సామాజికంగా అణగారిన వర్గాల పేరిట రాజకీయాలు చేసే కాంగ్రెస్, ఆర్జేడీలకు సొంత కుటుంబాలనే తప్ప ఇతర నేతలను పట్టించుకోని అహంకారమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బిహార్‌లో యూపీఏ కాలం నాటి ప్రతీకార రాజకీయాలకు తాము ముగింపు పలికామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి విరివిగా నిధులు కేటాయించడంతో మునుపెన్నడూ లేనంతగా ప్రగతిపథంలో ముందుకు పోతోందన్నారు. ఈ ఏడాది చివరలో ఎన్నికలు జరగనున్న బిహార్‌లో శుక్రవారం పర్యటించిన ప్రధాని రూ.7,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తూర్పు చంపారణ్ జిల్లాలోని మోతిహారీలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ కాంగ్రెస్, ఆర్జేడీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉద్యోగాల పేరుతో పేదల భూములు లాక్కొన్న ఆర్జేడీ సంకెళ్లను రాష్ట్ర ప్రజలు తెంచుకున్నారని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో 'బనాయేంగే నయా బిహార్.. ఫిర్ ఏక్‌బార్ ఎన్డీయే సర్కార్' అనే కొత్త నినాదాన్ని ఇచ్చి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. దేశవ్యాప్తంగా యువతకు ఉపాధి కల్పించేందుకు కేంద్రం రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెడుతుందన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీల పాలనలో బిహార్ పేదలు పక్కాగృహాలకు నోచుకోలేదని, ఉన్న ఇళ్లకు వెల్ల వేసుకోవాలన్నా డబ్బుల కోసం కిడ్నాపులకు పాల్పడే దోపిడీ ముఠాల దృష్టిలో పడతామని భయపడేవారన్నారు. గత 11 ఏళ్లలో పీఎం ఆవాస్ యోజన కింద బిహార్‌లో 50 లక్షల ఇళ్లు కట్టినట్లు తెలిపారు. తూర్పు భారతం అభివృద్ధి చెందాలంటే 'వికసిత్ బిహార్' సాధించడం చాలా కీలకమని మోదీ అన్నారు.

**బెంగాల్‌లో టీఎంసీ 'గూండా ట్యాక్స్'**

బుజ్జగింపు రాజకీయాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వం అన్ని హద్దులను దాటేసినట్లు ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. ఓటుబ్యాంకు రాజకీయాల కోసం చొరబాట్లను ప్రోత్సహించి బెంగాల్ ఆత్మగౌరవాన్ని, దేశ భద్రతను పణంగా పెడుతున్నారని విమర్శించారు. బెంగాల్‌లో పెట్టుబడులను టీఎంసీ 'గూండా ట్యాక్స్' అడ్డుకుంటోందని అన్నారు. శుక్రవారం రాష్ట్ర పర్యటనలో రూ.5,400 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశ్రామిక పట్టణం దుర్గాపుర్ సభలో మాట్లాడుతూ.. ముర్షిదాబాద్ లాంటి దాడులు జరిగేచోట, పోలీసులు పక్షపాత వైఖరి చూపేచోట పెట్టుబడిదారులు ఎలా వస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో భాజపాకు ఒక్క అవకాశమిస్తే పారిశ్రామికంగా దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతామన్నారు.

## ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు

**ఇంటర్నెట్‌డెస్క్:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు. తమ నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కర్ణాటక పార్టీ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీవల ఎమ్మెల్యేలు మొరపెట్టు కున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటుపడుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు. ఇదిలా ఉంటే.. నిధుల విడుదలలో జాప్యంపై ఎమ్మెల్యేల్లో కొద్దికాలంగా తీవ్ర అసహనం నెలకొంది. ఈ విషయమై గత నెల కాగ్వాడ్ ఎమ్మెల్యే రాజు కగే.. సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసహనం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయం వెలువడింది. ఇదిలా ఉంటే.. కొద్దిరోజులుగా కర్ణాటక రాజకీయాలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతుండటం, అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చుతున్న పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోపక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కోసం ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలు బేరసారాలు మొదలుపెట్టారని భాజపా ఆరోపిస్తోంది. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు వాళ్లిద్దరూ సిద్ధంగా ఉన్నారని విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వాదనను తోసిపుచ్చుతూ.. ఈ విధంగా స్పందించింది.

## మోస్ట్ వాంటెడ్ ఉగవ్రాది
## మసూద్ అజార్ 'జాడ' కనిపెట్టేశారు!

**కరాచీ:** గ్లోబల్ టెర్రరిస్టు, భారత మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు మసూద్ అజార్ తమ దేశంలో లేదని బుకాయిస్తు వస్తున్న పాకిస్తాన్ దొంగ బుద్ధి మరోసారి బయటపడింది. పాక్ చెబుతున్నది ఎంతమాత్రం నిజం కాదనే విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు తేటతెల్లం చేశాయి. మసూద్ అజార్ పాక్‌లో ఉన్న విషయాన్ని భారత్ ఇంటెలిజెన్స్ నిఘా వర్గాలు పసిగట్టేశాయి. పీవోకే(పాక్ ఆక్రమిత కశ్మర్) పరిధిలో గిల్జిట్ బాలిస్తాన్ ప్రాంతంలో మసూద్ సంచరించిన విషయాన్ని తాజాగా వెల్లడించాయి. మసూద్ అజార్ కదలికల్ని అత్యంత దగ్గరగా నిశితంగా పరిశీలిస్తున్న భారత్ ఇంటెలిజెన్స్.. బహవల్పూర్‌కు వెయ్యి కిలోమీటర్ల దూరంలో మసూద్ నివాస జాడలు ఉన్నట్లు తెలిపింది. ఇటీవల మసూజ్ అజాయర్ స్కర్దూ, సద్‌పారా ఏరియాల్లో కనిపించిన విషయాన్ని కూడా ఇంటెలిజెన్స్ స్పష్టం చేసింది. అక్కడ ప్రధానంగా పలు ప్రైవేటు, గవర్నమెంట్ గెస్ట్ హౌస్‌ల్లో మసూద్ కనిపించాడు. కాగా, ఇటీవల ఆల్ అజీరాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి బిల్వాల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ.. మసూద్ అజార్ తమ దేశంలో లేడంటూ చెప్పుకొచ్చారు. ఒకవేళ పాకి స్తాన్‌లో ఉన్నాడని భారత్ సమాచారం ఇస్తే తాము సంతోషంగా అతన్ని అరెస్ట్ చేస్తామ ని కూడా బుకాయించే యత్నం చేశారు. ఇప్పుడు పాకిస్తాన్‌లోనే అజార్ ఉన్నాడని భారత ఇంటెలిజెన్స్ స్పష్టం చేసిన తరుణంలో బిల్వాల భుట్టో ఏమంటాడో చూడాలి

**భారత్‌లో ఉగ్రదాడులకు సూత్రధారి**

భారత్‌లో ఇప్పటివరకూ జరుగుతూ వచ్చిన ఉగ్రదాడుల వెనుక మసూద్ అజార్‌ది కీలక పాత్ర. 2016లో పఠాన్‌కోట్‌లో ఎయిర్‌బేస్‌పై జరిగిన దాడితో పాటు 2019లో పుల్వామా ఉగ్రదాడిలో 40 మంది భారత సైనికుల్ని పొట్టన పెట్టుకున్న ఘటనలో కూడా మసూద్ అజార్ 'పాత్ర ఉంది. ఆ నేపథ్యంలో భారత్ మోస్గ్ వాంటెడ్ ఉగ్రవాదిగా మసూద్ అజార్ ఉన్నాడు.

## 10 ఏళ్లుగా ఈ ప్రభుత్వం మా బావను వెంటాడుతోంది

**ఇంటర్నెట్‌డెస్క్:** గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావను (రాబర్ట్ వాద్రాను ఉద్దేశిస్తూ) వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీటు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. హరియాణాలోని శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. ఈ క్రమంలో గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను దర్యాప్తు సంస్థ జప్తు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

# ప్రభుత్వ ఆసుపత్రిలో హానికర వ్యర్థాలను వేరు చేయనందుకు 30000 జరిమాన

**అక్షర రేఖ న్యూస్, జూలై 18, సిద్దిపేట ప్రతినిధి.** బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేస్తే జరిమాన తప్పదు కమిషనర్ అశ్రిత్ కుమార్ గారు ఆకస్మికంగా ఉదయాన్నే పారిశుద్ధ్య కార్మికుల హాజరు పరిశీలించటం జరిగింది.అనంతరం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో పర్యటించడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో కూరగాయలు మాంసం, విక్రయిదారులు ఎవరు కూడా తన దుకాణాలలో వెలుపడేటటువంటి చెత్తను బయట వేయకుండా మరియు పురపాలక సిబ్బంది ఏర్పాటు చేసినటువంటి డంపర్ బిన్ లో మాత్రమే వేయాలని అది కూడా కూరగాయలకు సంబంధించిన వ్యర్థాలను మరియు మాంసం వ్యర్థాలను వేరువేరుగా చేసి వేయాలని సూచించారు. ఎవరైనా వ్యర్థాలను వేరు చేయకుండా డంపర్ బిన్ లలో వేసినట్లయితే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అదే సమయంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కి సంబంధించిన కూరగాయలు మాంసం విక్రయాలు కాకుండా బయటివారు తమ ఇంట్లో వెలువడిన చెత్తను డంపర్ బిన్ లో వేయడం గమనించి వారిని పిలిచి ఇంట్లో వెలుబడిన చెత్తను ఇక్కడ ఎందుకు వేస్తున్నారు ప్రతి ఇంటికి ఉదయాన్నే వచ్చే మున్సిపల్ వారి చెత్త వాహనానికి చెత్తను వేరు చేసి అందించాలని మరోసారి ఇలా పునరావృతం అయితే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వెలువడిన వ్యర్థాలను వేరు చేసి ఇస్తున్నారా లేదా అని ఆకస్మికంగా తనిఖీ చేయటం జరిగింది. అట్టి డంపర్ బిన్ లలో వ్యర్థాలను వేరు చేయకుండా అన్నింటిని కలిపి వేయడం గమనించి ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో ఉన్నటువంటి హానికర చెత్త ఇంజక్షన్లు చెత్త డబ్బా నుండి సేకరించి సమయంలో మున్సిపల్ కార్మికులకు ఏదైనా అపాయం కలిగితే ఎవరూ బాధ్యులని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు చెత్తను వేరుచేసి ఇవ్వాలని హెచ్చరించడం జరిగిందని అయినప్పటికీ తీరు మారడం లేదనీ ఆస్పత్రి యాజమాన్యానికి వద్ద నుండి వెళ్తున్న సమయంలో బ్రిడ్జి వద్ద సత్య అనే వ్యక్తి ఇంట్లో వెలువడినటువంటి చెత్తను బ్రిడ్జి వద్ద వేయడం గమనించి వెంటనే వాహనాన్ని నిలిపి ప్రతిరోజు ఉదయాన్నే ఇంటింటికి వచ్చి మున్సిపల్ వారి చెత్త వాహనానికి మాత్రమే



చెత్తను వేరు చేసే అందించాలని ఎందుకు బహిరంగ ప్రాంతాల్లో వేస్తున్నారని హెచ్చరించారు. చెత్తను బహిరంగ ప్రాంతాల్లో వేసినందుకు వారికి 500 రూపాయలు జరిమానా విధించారు. మరియు కోమటి చెరువు వద్ద ఉన్నటువంటి బ్రిడ్జి పైనుండి ఎవరు చెత్తను కెనాల్ లో వేయడానికి వీలు లేకుండా కంచె ఏర్పాటు చేస్తున్న మనలను పరిశీలించారు.

## ముత్యాలమ్మ అమ్మవారి 16 రోజుల పండగ సందర్భంగా బోనాలు సమర్పించిన మల్లెల మడుగు డబల్ బెడ్ రూమ్ వాస్తులు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షరేఖ న్యూస్ జులై 18** ఖమ్మంమల్లెల మడుగు డబల్ బెడ్ రూమ్ సమీపంలో కొత్తగా వెలిసిన ముత్యాలమ్మ అమ్మవారి 16 రోజుల పండగ సందర్భంగా కాలనీ వాసులందరూ తమ వంతుక చాతనైన నైవేద్యాని బోనాలలో వండుకుని మేళా తాళాలతో , డప్పు వాయిదాలతో , నృత్యాలతో వచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కలు చెల్లించారు . సకాలంలో వర్షాలు కురిసి , పాడు పంటలు మంచిగా పండి , ఆయురారోగ్యాలతో , సిరిసంపదలతో , సుఖ సంతోషాలతో ప్రజలందరూ ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సిపిఐ పార్టీ కౌన్సిల్ సభ్యుడు , మల్లెల మడుగు డబల్ బెడ్ రూమ్ ప్రెసిడెంట్ బోడ వీరన్న , డబల్ బెడ్ రూమ్ వాస్తులు , బయట నుంచి వచ్చిన వాళ్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు .

## వ్యవసాయ శాఖ ఏడీఏకు సన్మానం...!



**అక్షర రేఖ న్యూస్, జూలై 18, సిద్దిపేట ప్రతినిధి.** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో ఉన్న శ్రీ రేణుకా మాత ఆలయాన్ని దర్శించుకున్న అగ్రికల్చర్ ఏడిఏ,పెద్ద గుండవెల్లి స్పెషలాఫీసర్ మల్లయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చాలా రోజుల నుండి అమ్మవారిని దర్శించుకోవాలని అనుకున్నాను కానీ నాకు అమ్మవారిని దర్శించుకుంటే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు, కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారుగా మహిమలు ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో అదృష్టమని ఆయన తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేసి అమ్మవారి ఫోటోను బహుకరించిన కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, క్యాషియర్ కొండ్ర యాదగిరి, శాశ్వత కార్యదర్శి చందిరి దుర్గారెడ్డి, ఉపాధ్యక్షులు మల్లు గారి ప్రభాకర్, కార్యదర్శి నిమ్మ సంజీవరెడ్డి, సభ్యులు చంద్రి కొండల్ రెడ్డి, నక్కల నర్సారెడ్డి, రాళ్లబండి ప్రవీణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెస్ ప్రకారం భోజనం పెట్టాలి ..

మున్సిపల్ కమీషనర్ సిపిచ్.హన్మంత రెడ్డి





**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** నిరుపేద విద్యార్థినివిద్యార్థులు చదువు కోవడం కోసం ఎక్కడి నుండో వొచ్చి ప్రభుత్వ హాస్టల్ లలో ఉంటారని వారికీ ప్రభుత్వం కల్పించిన కనీస సౌకర్యాలను అందించుటకు వార్డెన్ లు తోడ్పడాలి అని మున్సిపల్ కమీషనర్ సివెచ్.హన్మంత రెడ్డి అన్నారు,శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ షెడ్యూలు కులంలబాలుర వసతి గృహము ను సందర్శించి హాస్టల్ విద్యార్థుల, వార్డన్ సిబ్బంది హాజరు రిజిస్ట్రార్ ను, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు, అదే విధంగా విద్యార్థుల కోసం తయారు చేసిన ఆహార పదార్థములను, స్టోర్, వంట గదిని, విద్యార్థుల గదులను , బాత్ రూమ్లను పరిశీలించారు, విద్యార్థులు తమకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా హాస్టల్ లో పెట్టిన పిర్యాదు పెట్టెలో వ్రాసి వేయాలి అని అన్నారు, లేదా మున్సిపల్ కార్యాలయం నకు వొచ్చి నేరుగా పిర్యాదు చేయవొచ్చు అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పలు సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకొని వొచ్చారు .ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇన్చార్చ్ వార్డెన్ ముత్యాల రావు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జూనియర్ అస్సిటెంట్ లు యండి. గౌసుద్దీన్, ఎస్.ఎస్. ఆర్. ప్రసాద్ , ఇండ్ల మనోజ్ కుమార్ ,యాదగిరి ,శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ట్రంక్ లైన్ పనుల్లో వేగవంతం చేయండి

ఎమ్మెల్యే.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ అక్షరరేఖ ప్రతినిధి** సాగర్ రింగ్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మిస్తున్న ట్రంక్ లైన్ పనులను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వనస్థలిపురం మరియు హస్తినపురం డివిజన్ల నందు పలు కాలనీలు ముంపునకు గురయ్యేవి అని తెలిపారు.ప్రస్తుత ట్రంక్ లైన్ నిర్మాణం వల్ల ఎన్నో సంవత్సరాల సమస్య పరిష్కారం అవుతుంది అని తెలిపారు.గతంలో ఇట్టి ట్రంక్ లైన్ నిర్మాణం కోసం దాదాపు 2 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని,అట్టి నిధులు సరిపోకపోవడంతో మళ్ళీ అదనపు నిధుల కోసం జీ.హెచ్.ఏం.సీ.కమిషనర్ మరియు పలువురు అధికారులచే పలుసార్లు చర్చలు జరిపి మళ్ళీ మరికొన్ని నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఇట్టి ట్రంక్ లైన్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయితే మీద ఉన్న క్రిస్టియన్ కాలనీ,రాజీరెడ్డి కాలనీ,హస్తినపురం ఈస్ట్,న్యూ వెంకటరమణ కాలనీ,శ్రీ వెంకటరమణ కాలనీ,అనురాధ కాలనీ,ఓంకార్ నగర్ మరియు పలు చుట్టుపక్కల





కాలనీవాసులకు వరదనీటి సమస్యల నుంచి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుంది అని తెలిపారు.అలాగే నియోజకవర్గ పరిధిలో పలు ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని సుధీర్ రెడ్డి తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యువజన అధ్యక్షులు రవిముదిరాజ్,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త ఛాతిరి మధుసాగర్ పాల్గొన్నారు.

## ఎస్సై ను సన్మానించిన ఆర్టిఐ ప్రతినిధులు





**అక్షర రేఖ న్యూస్, జూలై 18, సిద్దిపేట ప్రతినిధి.** నూతనంగా భాద్యతలు చేపట్టిన కీర్తి రాజును శుక్రవారం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సిద్దిపేట డిస్టిట అధ్యక్షులు మొహమ్మద్ ఇర్ఫాన్, సిద్దిపేట మైనారిటీ ప్రెసిడెంట ఎండీ సలీంలు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... యువత డ్రగ్స్ కు అలవాటు పడొద్దని, సైబర్ నేరాలకు గురి కావద్దని పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతంగా పూర్తిచేసే విధంగా కృషి చేయాలని ఎస్సై తో చర్చించినట్లు తెలిపారు.

## ముగ్గురు కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్స్ గా ఉద్యోగోన్నతి.



- ప్రమోషన్ తో పాటు బాధ్యతలు పెరుగుతాయి.
- ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి.

.... కె.నరసింహా ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.

- మిఠాయి పంచి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** నడిగూడెం పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న కానిస్టేబుల్ వి.ఉపేందర్, పాలకివీడు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ బి.వెంకటేశ్వర్లు, మునగాల పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ జి.శ్రీకాంత్ లు ముగ్గురు హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఎస్పి మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ప్రమోషన్ పొందిన ముగ్గురు హెడ్ కానిస్టేబుల్ లకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలు కు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ కోరినారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరినారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ఎస్పీ వెంట అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఆర్ డీస్పీ నరసింహ చారి, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.

# తడ్ పాకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు వేగవంతం

ఇందిరమ్మ కమిటీ సభ్యులు
గొల్ల గంగాధర్
బడిగే శ్రీనివాస్

**అక్షర రేఖ న్యూస్ (జూలై 18 నిజామాబాద్ ప్రతినిధి)** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఎర్గట్ల మండలంలోని తడ్ పాకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు వేగవంతంగా పనులు జరుగుతున్నాయని ఇందిరమ్మ కమిటీ సభ్యులు గొల్ల గంగాధర్ ,బడిగే శ్రీనివాస్ తెలిపారు . తడ్ పాకల్ గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం కోసం అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అనీల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధి పొందిన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.తడ్ పాకల్ గ్రామంలో మొత్తం ఇండ్లు 25 మంజూర్ ఇచ్చారని



అన్నారు.ఇందులో ప్రస్తుతం 15 ఇండ్లు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.ఈసందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్ కు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తరపున, కమిటీ సభ్యుల తరపున, గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# అడ్మిషన్ పొందిన...స్కూల్లో జాయిన్ కానివ్వట్లేదు..





ఇంటి వద్దనే విద్యార్థులు.
బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పై చర్యలు తీసుకోండి.
కలెక్టరుకు వినతి పత్రం:
టిఎస్ఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ల సత్యనారాయణ.

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జులై 18** దేవుడు కరుణించిన గాని, పూజారి వరం ఈయటం లేదు, అన్నట్లుగా ఉన్నది బెస్ట్ అవైలబుల్స్ లో చదివే విద్యార్థుల అడ్మిషన్ పొందిన విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో జాయిన్ కావడానికి వెళ్తే, జాయిన్ చేసుకోవట్లేదని పలువురు విద్యార్థి సంఘ నాయకులు, టిఎస్ఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యనారాయణ ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతి పత్రం అందజేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలరోజులైనా గాని ఇంతవరకు బెస్ట్ అవైలబుల్స్ స్కూల్స్ నడిపించే యాజమాన్యాలు విద్యార్థులను జాయిన్ చేసుకోవట్లేదని వారు కలెక్టర్ ముందు వాపోయారు. గత విద్యా సంవత్సరంలో పెండింగ్ లో ఉన్న స్కూల్ బకాయలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని దానికి నిరసనగానే బెస్ట్ అవైలబుల్స్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న స్కూల్స్ యాజమాన్యాలు విద్యార్థులను చేర్చుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వారు తెలిపారు. అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యాలకి, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య విద్యార్థిని, విద్యార్థుల యొక్క విద్యా సంవత్సరం నష్టపోవాల్సి వస్తుందని ఆయన కలెక్టర్కు విన్నవించారు. తక్షణమే విద్యార్థుల యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అడ్మిషన్ స్వీకరించే విధంగా అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యాన్ని, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని ఆదేశించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, సత్యనారాయణ, అర్జున్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మహిళల సమగ్ర అభివృద్ధికి మహిళా సంఘాలు ప్రధానమైన వేదికగా మారాయని స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.



**(అక్షర రేఖ) జూలై 18, 2025-నిర్మల్:** శుక్రవారం సాయంత్రం పట్టణంలోని పెన్షనర్ల భవనంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అతిథులను మహిళా సంఘాల సభ్యులు పూల మొక్కలు అందిస్తూ ఆత్మీయంగా స్వాగతించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో 12,043 మహిళా సంఘాలు పనిచేస్తున్నాయని, వీటిలో 1,39,361 మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. నిర్మల్ నియోజకవర్గంలోని 7 మండలాల్లో 4,986 మహిళా సంఘాల ద్వారా 57,908 మంది సభ్యులు ఆర్థిక, సామాజిక అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్నారని వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 816 సంఘాలకు రూ.74.40 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలోని 282 సంఘాలకు రూ.27.86 కోట్ల రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. అంతేగాక, గత సంవత్సరానికి సంబంధించి 29,676 మహిళా సంఘాలకు రూ.34.28 కోట్ల వడ్డీ లేని రుణాలు అందించినట్లు తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు, కుట్టు మిషన్ల ద్వారా యూనిఫామ్ తయారీ వంటి కార్యక్రమాల్లో మహిళా సంఘాలు చురుగ్గా పాల్గొంటున్నాయని తెలిపారు. మహిళా సంఘాల కోసం రెండు సోలార్ ప్లాంట్లకు మంజూరైన రూ.3 కోట్ల నిధుల వివరాలు వెల్లడించారు. అనంతరం 24 మంది లబ్ధిదారులకు రూ.16.97 లక్షల విలువైన చెక్కులను, మరో 10 లక్షల విలువైన ప్రమాద భీమా చెక్కును శాసనసభ్యులు, అధికారుల చేతుల మీదుగా అందజేశారు. ఉత్తమ ప్రగతిని సాధించిన మహిళా సంఘాల సభ్యులకు శాలువాలతో సన్మానం చేశారు. మహిళా సభ్యులు తమ అభివృద్ధి పయనాన్ని పంచుకున్నారు.

# ఉప్పల్ కి 100 పడకల ఆసుపత్రి మంజూరు చెయ్యండి.

కలెక్టర్ మను చౌదరి అధ్యక్షతన దిశ కమిటీ సమావేశం

**ఉప్పల్(అక్షర రేఖ)జూలై:18** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ మనూ చౌదరి అధ్యక్షతన జరిగిన దిశ కమిటీ మీటింగ్ లో దిశ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతు ఉప్పల్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,ఉప్పల్ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి, గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకి స్థలం కేటాయించాలని కోరారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసే వారికి బిల్లులను సకాలమ్‌లో చెల్లించాలని,డబుల్ బెడ్ రూంలో లిఫ్ట్ లు పనిచేయడం లేధని అని అక్కడ నివసిస్తున్న వారికి సరైన






సౌకర్యాలు కల్పించాలని కోరారు.ప్రభుత్వ అధికారులను బెదిరిస్తున్న వారి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పై మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు సమంజసం కాదు



**అక్షర రేఖ న్యూస్ జూలై 19 ఆత్మకూర్** బిఆర్ ఎస్ పార్టీ విస్తృతస్థాయి కార్యక్రమం లో మంత్రి వాకిటి శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని కాంగ్రెస్ నాయకులు రహమతుల్లా, నల్గొండ శ్రీను, రాయచూర్ పరమేష్, తులసి రాజ్ యాదవ్ లు శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పదవుల కోసం రాజకీయ లబ్ధి కోసం పార్టీలు మారే వ్యక్తి మాజీ శాసనసభ సభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అని పార్టీ కోసం ప్రతిక్షణం తపన పడే వ్యక్తి కార్యకర్త స్థాయి నుండి మంత్రి స్థాయి వరకు ఎదిగిన మంత్రి వాకిటి శ్రీహరి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నామని. పదేళ్ల పాలనలో చిట్టెం రామ్మోహన్ రెడ్డి బి ఆర్ ఎస్ కార్యకర్తలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఎన్నికలు వచ్చినప్పుడే కార్యకర్తలు గుర్తుకు రావడం ఏంటని వారు ఎద్దేవా చేశారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ రాజకీయ భిక్ష పెట్టిందని అలాంటిది కాంగ్రెస్ పార్టీని పార్టీ పై పని చేసే వ్యక్తులను దూషించడం సరికాదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మనివర్ధన్ రెడ్డి గడ్డం శ్రీనివాస్ యాదవ్ కోట్ల వెంకటేష్ యాదయ్య శెట్టి సాయి రాఘవేంద్ర అబ్దుల్ గడ్డమీద అశోక్ దామోదర్ తదితరులు ఉన్నారు.

## డిలర్ బాలయ్య ను పరామర్శించిన

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు
నాగుల గోవర్ధన్



**అక్షర రేఖ న్యూస్ (జూలై 18 నిజామాబాద్ ప్రతినిధి)** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని పోత్నూర్ గ్రామంలో రేషన్ డీలర్ బాలయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బాలయ్య కాలు ఇన్ఫెక్షన్ కావడం వల్ల నిజామాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స కోసం వెల్లడం జరిగింది. అక్కడ డాక్టర్లు కాలు పూర్తిగా ఇన్ఫెక్షన్ కావడంతో మొకాలు కింది వరకు తీసివేశారు. కుటుంబం పోషించే పెద్దదిక్కైన బాలయ్య కుటుంబం ఆవేదన చెందుతున్న వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

పేదోని సొంతింటి కల నెరవేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం:వజ్రేష్ యాదవ్
పీర్జాదిగూడలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన వజ్రేష్ యాదవ్, తుంగతుర్తి రవి, అమర్ సింగ్.



**మేడిపల్లి(అక్షర రేఖ)జూలై:18** సొంతిల్లు ఉండాలన్న ప్రతి పేదోడి కలను ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 6 వ డివిజన్లో వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తో కలిసి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను సకాలములో పూర్తి చేసుకున్నచో ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సాయం త్వరగా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, మాజీ గ్రంథాలయం చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కనకదుర్గ,మాజీ కార్పొరేటర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.

## బుద్ధుడితో నా ప్రయాణం



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షరేఖ న్యూస్ 18** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాటకంలో భక్త రామకలక్షత్రంలో తరతరాల చరిత్ర భారత రాజ్యాంగ నిర్మాత చరిత్రను తిరగ రాసిన మహానుభావుడు డాక్టర్ బిమ్ రామ్ జి అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక రూపంలో కల్లగ కట్టినట్టుగా అద్భుతంగా ప్రదర్శించడం జరిగినది అంబేద్కర్ వేషం చాలా అద్భుతంగా నిజంగా మళ్లీ అంబేద్కర్ ఖమ్మం జిల్లా వచ్చి ఇక్కడ మన మధ్యలోనే ఉన్నాడని ఆ భగవంతు అలా అనిపించింది డాక్టర్ భీమ్ రాంజీ ఇంత చక్కటి అద్భుతమైన మన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చరిత్ర మళ్లీ ఈ నాటక రూపంలో తెరమీద రెండు గంటల సినిమాల జనాలు కూర్చొని ఎంత ప్రశాంతంగా చరిత్రను తెలుసుకున్నారు వారికి ఇంత మంచి ప్రోగ్రామ్ నిర్వహించిన అంబేద్కర్ వాదులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ డాక్టర్ భీమ్ రామ్ జి అంబేద్కర్ వాది మాల మహానాడు ఉమ్మడి భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లా. జిల్లా ఇన్చార్జి దామల సత్యం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు జై భీమ్ జై మాల జై అంబేద్కర్

# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్కౌంటర్





**ఖమ్మం జిల్లా ప్రతినిధి అక్షర రేఖన్యూస్ జులై 18** భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులతో అబుజ్‌మడ్ అటవీ ప్రాంతం దద్దరిల్లింది. నారాయణపూర్‌లో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో మావోయిస్టులు ఎదురు పడటంతో ఇరువర్గాల మధ్య కాల్పులు జరిగాయి. శుక్రవారం మధ్యాహ్నం నుంచి జరుగుతున్న ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మరణించినట్లు తెలుస్తోంది. ఆరుగురి మృతదేహాలతో పాటు.. రైఫిల్స్, పేలుడు పదార్థాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు వెల్లడించారు. కాగా.. ఎన్కౌంటర్లో హతమైన మావోయిస్టుల వివరాలు ఇంకా వెల్లడించలేదు. ఆపరేషన్ ముగిసిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతుండగా.. మృతుల సంఖ్య పెరిగే ఆస్కారం ఉన్నట్లు సమాచారం. ఆపరేషన్ కగార్ లో భాగంగా ఇప్పటికే అనేక మంది మావోయిస్టులు ఎన్కౌంటర్లలో మరణించారు.

# పేద ప్రజల స్వంత ఇంటి కళ నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం

రెంజర్ల ఇందిరమ్మ కమిటీ సభ్యులు
గడ్డం రమేష్, షరీఫ్



**అక్షర రేఖ న్యూస్ (జూలై 18 నిజామాబాద్ ప్రతినిధి)** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని ముప్కల్ మండలం రెంజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పనులు జరుగుతున్నాయని ఇందిరమ్మ కమిటీ సభ్యులు తెలిపారు.లబ్ధిదారులు మాట్లాడుతూ పేద ప్రజలకు పెద్దన్నగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్ కు ఎప్పటికీ రుణపడి ఉంటామని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా రెంజర్ల గ్రామంలో కమిటీ సభ్యులు పేదవారి మైన మాకు ఇండ్లకు అవసరమయ్యే ఇసుక ,మొరం, ఇటుకలు , ఐరన్ వంటి వస్తువులను తక్కువ ధరకు మాట్లాడి మా దగ్గర నయ పైసా అశించకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలోగడ్డం రమేష్, బుయ్య నిరాశ , శుశాంత్ , షరీఫ్, గద్దల భూమేశ్వర్, తాళ్ళ వెరోనిక స్వర్ణన్, చిటుమల ప్రతిప్, చిటుమల చింటు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పేద ప్రజల సమస్యల పరిష్కారం కై పోరాడుదాం

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ పిలుపు.



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్రమే అక్షర రేఖ అక్షర రేఖ న్యూస్జులై, 18** ,అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఖమ్మం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు శుక్రవారం ఖమ్మం సుందరయ్య భవన్లో ప్రారంభమైనాయి. ప్రారంభానికి ముందు సంఘం జెండాను సీనియర్ నాయకురాలు దొండేటి సుగునమ్మ ఎగురవేశాలు. అనంతరం మెరుగు రమణ అధ్యక్షతన ప్రారంభ సభ జరిగింది .ఈ సభలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ మహిళలు విద్యా, వైద్యం, ఉపాధి ,శాస్త్ర ,సాంకేతిక, రంగాల్లో అభివృద్ధి చెందుతున్నా సమాజంలో సమానంగా చూడడంలో నేటికీ వివక్షత కొనసాగుతుందని దీనికి కారణం పాలకుల నిర్లక్ష్యమని ఆమె అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై అత్యాచారాలు, హత్య, హింస, పెరుగుతుందని సనాతన ఆచారాల పేరుతో అన్నారు. ఇందులో భాగమే ఇటీవల బెంగాల్ ఆర్ జి కాలేజీలో ట్రైనీ డాక్టర్ ను అత్యాచారం చేసి హత్య చేశారని, ఇటీవల లా కాలేజీలో విద్యార్థినిపై అత్యాచారం చేసి చంపారు మహారాష్ట్ర పూణేలో ప్రొఫెసర్ వేధింపులతో అమ్మాయి చనిపోవడం బిజెపి అవలంబిస్తున్న ఉదాసీనత, నిర్లక్ష్యం, కారణమన్నారు .కత్వా, ఉన్నావా ఘటనలు చూసిన బిజెపి నైజం తెలుస్తుంది అన్నారు. ఏ గతంలో చూసిన దోషులను కాపాడుతూ మహిళలు కట్టుకునే బట్టల మీద వారి ఆచారాల మీద మాట్లాడుతున్నారని ఆమె విమర్శించారు. శాస్త్రీయ ఆలోచనలను, డార్విన్ సిద్ధాంతాన్ని , పాఠ్యఅంశాల నుండి తీసేసి అశాస్త్రీయ, మూఢ విశ్వాసాలను, పాఠ్యపుస్తకాలలో అమలు చేయాలని చూస్తున్న బిజెపి విధానాలను మహిళలు వ్యతిరేకించాలని ఆమె అన్నారు.మోడీ అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లో ధరలు తగ్గిస్తానని చెప్పి నిత్యవసర వస్తువుల ధరలన్నీ మూడు రేట్లు, నాలుగు రేట్లు, పెరిగి సాధారణ ప్రజలకి నిత్యవసర వస్తువుల ధరలు అందుబాటులో లేవు అన్నారు. మహిళలు పౌష్టికాహారం లేక, నూటికి 48 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారని, ప్రభుత్వ ఆరోగ్య శాఖ లెక్కలే రిపోర్టులు ఇస్తున్నాయని ఆమె అన్నారు. వైద్యం అందుబాటులో లేక మహిళలు చనిపోతున్నారని కాపాడే చర్యలు ప్రభుత్వం దగ్గర లేవన్నారు. 27% పిల్లలకు పౌష్టికాహారం లేక రక్తహీనతతో బాధపడుతున్నారని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం రక్షణ చర్యలు లేవు అన్నారు. మహిళలు పిల్లలు పేదలు ఆరోగ్యంగా ఉండాలంటే కేంద్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని ఆమె డిమాండ్ చేశారు .ఆహార భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వైద్యం కోసం కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళల సాధికారికకు కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లను తక్షణ అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రామాలలో వ్యవసాయంలో పని దినాలు తగ్గినందున ఉపాధి హామీ పనికి బడ్జెట్ పెంచాలని సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకూలి 600 రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని, ఆమె డిమాండ్ చేశారు. అలా ఉపాధి కల్పించినప్పుడే మహిళ ,పేదల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ఆమె అన్నారు. బిజెపి ప్రభుత్వం తినే తిండి మీద, కట్టుకునే బట్టల మీద, పేదల ఆచారాల మీద,క నిబంధనలను పెట్టి మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని బిజెపి ఎడల మహిళలు జాగ్రత్త వహించాలని ఆమె అన్నారు. మహిళా వ్యతిరేక ,రైతు వ్యతిరేక, ప్రజావ్యతిరేక, విధానాలపై ఐక్యంగా మహిళలు పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం, డ్రగ్స్, ను అరికట్టడంలో విఫలమయ్యారని దశలవారీగా మద్యాన్ని డ్రగ్స్ ను నిషేధించాలని ఆమె డిమాండ్ చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రకటనలు చేస్తున్నారని కోటి మందికి ఉపాధి కల్పించకుండా ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఆరోగ్యం, అందించకుండా ఎలా కోటీశ్వరులను చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆచరణలో అమలయ్యే పథకాలను మహిళలకు వర్తింపజేసి ఆర్థిక అభివృద్ధికి విధివిధానాలు రూపొందించి మహిళా పారిశ్రా మిక విధానాలను అమలు చేయాలని మహిళా సాధికారతకు ఉన్న చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఆమె ఖండించారు. మల్లన్న మాటలు వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఎవరైనా సమాజంలో భాగంగా ఉన్న మహిళలను గౌరవించాలని ,రక్షణ ఉపాధి కల్పించడంలో పాలకులు తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుగ్గ వీటి సరళ, రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ ఎండి మెహ్రూనీసాభేగం ,పి నాగ సులోచన, పి ప్రభావతి, శీలం కరుణ, పి సుమతి, కే అమరావతి, జి సునీత, జి రజిత ,బెల్లం లక్ష్మి ,ఐద్వాజిల్లా, మండల, నాయకురాలు పాల్గొన్నారు. అనంతరం క్లాసులను మల్లు లక్ష్మి బండారు రమేష్ బోధించారు. క్లాసులకు సంఘం జిల్లా కార్యదర్శి బండి పద్మ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ క్లాసులు ఈరోజు, రేపు. జరగనున్నాయి.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు.



**(అక్షర రేఖ) జూలై 18, 2025-నిర్మల్:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శుక్రవారం ఉదయం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి సన్నిధికి వచ్చిన మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు వేద మంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం అర్చకులు మంత్రికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే మహంకాళి, దత్తాత్రేయ స్వామిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం వసతి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రికి నిర్మల్ పెయింటింగ్స్ చిత్రపటం బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తోందని, బాసర నూతన ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మాస్టర్ ప్లాన్ అమలుపై ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రితో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంతకుముందు ఐఐఐటి వసతి గృహంలో మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ పాఠక్, ఈవో సుదర్శన్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిర్మల్ బాసర పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఐటీ,



(అక్షర రేఖ) పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి బాసర ఐఐఐటీ వసతి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలను అందజేశారు. అనంతరం జిల్లా అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై మంత్రి అధికారులతో చర్చించారు.

## కేటీర్ తన పిచ్చి వాగుడుతో

తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు
మహమ్మద్ జావీద్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జులై 18** ఇది ప్రజా ప్రభుత్వం, ఇక్కడ ప్రజాపాలన నడుస్తుంది. అడ్డగోలు మాట్లాడితే తగిన రీతిలో బుద్ధి చెబుతాం.. ఉనికిని చాటుకోవాలన్న తపన తప్ప ఆయనకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదు ముఖ్యమంత్రిపై ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు మానేసి, కేసీఆర్ తో అసెంబ్లీకి వచ్చి వాదనలు వినిపించాలి తెలంగాణకు ద్రోహం చేసి, మళ్లీ వాళ్ళే సిగ్గులేకుండా ఆరోపణలు చేస్తున్నారు అని పీసీసీ మెంబర్ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ మండిపడ్డారు

# మన జిల్లా మన నీరు లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల నిర్మాణం

రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్లో ఇంకుడు గుంత ను నిర్మించిన కలెక్టర్, డీసీపీ




**రఘునాథపల్లి/ అక్షర రేఖ) జూలై:18** వర్షపు నీటిని ఒడిసి పడతాం భూగర్భ జలాల ను పెంపొందించుదాం ఇంకుడు గుంత ను నిర్మిద్దాం భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా చూసుకుందాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మన జిల్లా మన నీరు లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ లో చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఇంకుడు గుంత నిర్మాణం చేసారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. భూగర్భ జలాల పరిరక్షణ అనేది ఒక సామజిక బాధ్యత అన్నారు వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు, భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు విరివిగా నిర్మించుకోవాలన్నారు గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా.. పర్యావరణంలో మార్పులు వస్తుంటాయాని...ఈ భూగర్భ జల మట్టం ప్రమాద స్థాయికి చేరక ముందే..మేల్కొని భూగార్భ జల మట్టాన్ని పెంచవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు ఇందుకు ఇంకుడు గుంతలు ఒక మార్గమని.... ఈ కార్యక్రమాన్ని వ్యక్తి గతంగా, సామాజిక పరంగా భారీ ఎత్తున చేపట్ట గలిగితే భవిష్యత్ తరాలకు కలుషితం లేని నీరు, స్వచ్ఛమైన నీరును అందించగలుగుతామన్నారు మన జిల్లా మన నీరులో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,ఆసుపత్రులు,పాఠశాలలు మొదలగు వాటిలో ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టామని... ఇదే విధంగా ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ఉండేలా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి నిర్మాణం చేపట్టాలన్నారు అనంతరం డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి వన మహోత్సవం లో భాగంగా కలెక్టర్ మొక్కలను నాటారు ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు రఘునాథ్ పల్లి సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎఫ్ ఆర్ వో కొండల్ రెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శోభారాణి, బి టి ఆఫీసర్ నరేష్ నాయక్, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎస్సై నరేష్ యాదవ్, ఏఎస్ఐ, కట్టమల్లు, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

# వికలాంగులకు 6వేలు, వృద్ధులు, వితంతువుల చేయూత పెన్షన్ 4వేలకు పెంచాలి

-వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్

**రఘునాథపల్లి/ అక్షర రేఖ) జూలై:18** కాంగ్రెస్ తమ మేనిఫెస్టో పెన్షన్ పై ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలి. ఈనెల 29న చేయూత పెన్షన్ దారుల జిల్లా మహాసభ. వికలాంగుల పెన్షన్ 6 వేలకు వృద్ధులు వితంతువుల చేయూత పెన్షన్ 4 వేలకు పెంచాలని కాంగ్రెస్ తమ మేనిఫెస్టో పెన్షన్ పై ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయకపోతే వికలాంగుల ఆత్మబంధువు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వికలాంగులతో పాటు చేయూత పింఛన్దారులందరూ ఏకమై హామీ అమలు కోసం యుద్ధంచేస్తామని వి హెచ్ పి ఎస్ జిల్లాఅధ్యక్షుడు గడ్డంసోమరాజ్ అన్నారు రఘునాథపల్లి మండల కేంద్రంలోని విహెచ్పిఎస్ ఎంఎస్పి సంయుక్త సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డంసందీప్ వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల విషయంలో ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని, మాటల్లో ఒకటి, చేతల్లో మరొకటి చెబుతూ పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తున్నదిఅని మండిపడ్డారు. అన్ని అర్హతలు నుండి పెన్షన్లు రాక వికలాంగులు, చేయూత పెన్షన్ దారులు అనేక అవస్థలు పడుతున్నారని, ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేయాలని, అర్హత కలిగిన వారికి వాహనాలు ఇతర పరికరాలు అందజేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులు, చేయూత పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మరో పోరాటానికి సిద్ధమయ్యామని, ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో ఫెన్షన్ దారులను చైతన్యం చేస్తూ పోరాటానికి సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే పెన్షన్ వికలాంగులకు 6వేలు, వృద్ధులు వితంతువుల చేయూత పెన్షన్ 4వేలకు పెంచుతామని గద్దెనెక్కి, 18 నెలలు గడుస్తున్నా ఆ హామీలు నెరవేర్చకుండా కాళ్లులేనోళ్ల, చేతులు లేనోళ్ల, కండ్లు లేనోళ్ల పెన్షన్ ఎగగొట్టడం రేవంత్ సర్కార్ కు తగదని మండిపడ్డారు, వారికి రావాల్సిన పెన్షన్ ఇవ్వకుండా వేలకోట్ల రూపాయల బడ్జెట్ పక్కదారి పట్టించి ద్రోహం చేస్తున్నారని అన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న వర్గాలకు, పేదలకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి కానీ పేదల్లో మెజార్టీగా ఉన్న, కేవలం పెన్షన్ మీదనే ఆధారపడి జీవిస్తున్న వికలాంగుల, ఆసరా పెన్షన్ దార్ల పొట్ట కొట్టడం ప్రభుత్వానికి తగదని విమర్శించారు. 18 నెలలుగా కొత్త పెన్షన్లు ఇవ్వకుండా, పెంచుతామన్న హామీ నెరవేర్చకుండా దగా చేస్తుంటే, ప్రతిపక్ష పార్టీలు, రాజకీయ పార్టీలు మౌనం వహించడం దారుణమని అన్నారు. పెన్షన్ దారుల బాధలు, ప్రభుత్వానికి ఎట్లాగూ కనబడడం లేదు.., కనీసం ప్రతిపక్షాలు, పార్టీలకు కూడా కనబడవా..? అని ప్రశ్నించారు. పోరాటాల ద్వారానే ఇదివరకు పెన్షన్ సాధించామని మరల ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వికలాంగులు, ఆసరా పెన్షన్



దారులను ఏకం చేసి లక్షలాదిమందిని కదిలించి ఆగస్టు 13న ఎల్బీ స్టేడియం లో లక్షలాదిమందితో వికలాంగుల, చేయూత పెన్షన్ దార్ల గర్జన నిర్వహిస్తున్నామని, ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ నెల 29 జనగాంలో వికలాంగులు, చేయూత పెన్షన్ దారులతో జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని, దీనికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరై ప్రసంగిస్తారని, అందుకు జిల్లాలో ఉన్న పెన్షన్ దారులు సభకు తరలి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండలఅధ్యక్షుడు సుంచుసురేందర్, రవి,కొన్నె లక్ష్మి,అరెల్ల బిక్షపతి,యాదగిరి,వెంకటేష్,అచ్చయ్య, సుధాకర్, రామగిరి విజయ్, కుమార్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు సువర్ణావకాశం

దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం



**తరిగొప్పుల : జనగామ జిల్లా ( అక్షర రేఖ) జూలై : 18** తరిగొ ప్పుల మండల కేంద్రం ఎంపిడివో కార్యాలయంలో గ్రామీణ నిరుద్యోగ యువత యువకులకు నైపుణ్యం కల్పించడం, కనీస వేతనం లక్ష్యంగా పెట్టుకుని, గ్రామీణ జీవనోపాధిని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వ చేపట్టిన, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం, మండల ఎంపిడివో కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ క్రమంలో ఎంపిడివో మరియు ఎంపీవో మాట్లాడుతు మండలంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువతీ యువకులు ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్, కొరకు 18 నుండి 25 సంవత్సరాల లోపు అవివాహితులు అయి ఉండాలి అన్నారు. అందుకుగాను కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఈ జీ ఎం ఎం శాఖల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యునికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ మరియు లాజిస్టిక్స్, రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు, కల్పిస్తారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం మరియు వసతి గల యునిఫామ్స్, రూ. 3000 భృతి అందించడానికి కేంద్ర ప్రభుత్వంచే ధృవీకరించబడిన సర్టిఫికెట్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మరియు రాష్ట్ర ప్రభుత్వం ఈ జీ ఎం ఎం ఇవ్వడం జరుగుతుంది. శిక్షణ అనంతరం హైదరాబాదులో ప్రముఖ కార్పొరేషన్ కంపెనీల యందు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది అన్నారు. అభ్యర్థులు తమ యొక్క విద్యార్హత ధృవీకరణ పత్రాలు, రేషన్ కార్డు, మరియు ఆధార్ కార్డు లను నిరుద్యోగ యువతీ యువకులు మండల ఎంపిడివో కార్యాలయము నందు హాజరు పర్చగలరని చెప్పారు. ఈ కార్యక్రమం మండల ఎంపిడివో మరియు ఎంఇఓ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ అధికారులు గ్రామాల కార్యదర్శులు, కరోబర్లు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**జనగామ జిల్లా/ అక్షర రేఖ) జులై :18** శుక్రవారం స్టేషన్ ఘనపూర్ పట్టణం లోని సిరిపురం గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గస్థాయి ఇందిర మహిళ శక్తి సంబరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి పాల్గొని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ లతో కలిసి సభకు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇందిరా మహిళ శక్తి సంబరాలు పురస్కరించుకుని అతిథులు కేక్ ను కట్ చేయించి మహిళలకు తినిపించారు. ఈ సందర్భంగా ఇందిరా మహిళ శక్తిని చాటుతూ... మహిళ సంఘాల ఆధ్వర్యంలో విజయవంతంగా ప్రగతిలో కొనసాగుతున్న పలువురు తాము చేపడుతున్న కార్యకలాపాలను వివరించారు. మరింత ప్రోత్సాహాన్ని అందిస్తే పరిశ్రమల స్థాపనకు సంసిద్ధత వ్యక్తం చేశారు. అనంతరం శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ... తన నియోజకవర్గం లోని ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలని ఆకాంక్షించారు. ఒక మహిళ తన కుటుంబం కోసం తన అభివృద్ధి కోసం 50 వేలు సంపాదించడమే కాక తనతో పాటుగా నలుగురికి ఉపాధి చూపెట్టడం గొప్ప విషయం అన్నారు. మహిళలు సాధికారిక దిశ గా కొన సాగుతుండడం తో ప్రభుత్వం కూడా అత్యంత మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకం మహిళల పేరుతోనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మహిళలు తలచుకుంటే సాధించినది ఏమీ లేదని తాను ఒక మహిళ పక్షపాతిగా తెలియజేశారు. తన నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ప్రతి మండలంలోనూ బస్సు, పెట్రోల్ బంక్, సోలార్ పవర్ ప్లాంట్ వంటివి తప్పనిసరిగా మంజూరు చేయిస్తానన్నారు. సంఘ సభ్యురాలుగా ఉన్నవారికి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కుటుంబంలోని వారు ఆకస్మికంగా చనిపోతే 10 లక్షలు బీమా అందజేయడం జరుగుతుందని అదేవిధంగా ఆ మహిళ పేరుపై రెండు లక్షల రుణము ఉంటే మాఫీ చేయడం జరుగుతుందన్నారు. మీలో ఉన్న శక్తిని సమాజం గుర్తించిందన్నారు. మండల సమాఖ్య భవనాలు నిర్మాణాలకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సంపాదనతో పాటు పిల్లల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని, చెడు వ్యసనాలకు బానిస



కానీయరాదన్నారు. వారిని క్రమశిక్షణలో పెడుతూ ఉన్నత చదువులు చదివించాలన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మాట్లాడుతూ... జిల్లాలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ మహిళా సంఘాల కార్యకలాపాలు ప్రశంసనీయమని అభినందించారు అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్లు అంటే మామూలు విషయం కాదని గ్రామానికే ఆదర్శ వ్యక్తులు అన్నారు పాఠశాలలో అభివృద్ధి పనులు తమ పిల్లలు కోసమే చేపడుతున్నట్లుగా పూర్తి చేయటం మహిళా శక్తికి నిదర్శనంగా పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని నిర్దేశించినట్లుగా పాఠశాలల ప్రారంభ దశలోని నిర్ణీత సమయం కంటే ముందుగా స్కూల్ యూనిఫామ్ అందించడం మహిళా శక్తికి తార్కాణంగా తెలియజేశారు. మధ్యాహ్నం భోజనం పథకంలోనూ పేరెంట్స్ మీటింగ్ లలో మహిళా సంఘాల పాత్ర వర్ణించరానిదన్నారు. ప్రతి మండలంలో ఇందిరా మహిళా క్యాంటీన్స్ ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. ఆగస్టు 15వ తేదీ లోపు వనిత టీ స్టాల్స్ 50 వరకు లక్ష్యంగా రూపొందించామని, వనిత టీ స్టాల్స్ లలో జిరాక్స్ సెంటర్, స్టేషనరీ వంటివి ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మహిళలు చదువు లేకుండానే వ్యాపారాల లో రాణించడం అద్భుతంగా ఉందని విద్య కొనసాగిస్తే మరింత అద్భుతాలు సృష్టించవచ్చునన్నారు. జిల్లాలో ఓటర్లలో సగభాగం మహిళలే ఉన్నారని, ప్రస్తుతం మహిళా సంఘాలలో ఉన్న మహిళల కంటే రెట్టింపు మహిళలు సంఘాలలో చేరవలసిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా మహిళా సంఘాలు కృషిచేసి వారి జీవితాలకు మార్గదర్శకులు అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య ఆర్డిఓ డి ఎస్ వెంకన్న జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి వసంత డిపిఎం నళిని మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ చెరువు ఏడు కులస్తులకు సంబంధించింది



**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి గైనిశంకర్ కోటగిరి** నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల్ గ్రామం బస్వాపూర్ గ్రామ పరిధిలో ఉన్న ఉర చెరువు ఇట్టి గ్రామంలో కలదు మా ఊరి చెరువుని ముదిరాజ్ కులస్తులు వాళ్ల సంఘం పేరు మీద రిజిస్ట్రేషన్ చేయకూడదని గ్రామ ప్రజలు తీర్మానం చేసినారు ఇట్టి గ్రామ చెరువు ఏడు కులాలకు సంబంధించింది చెరువు కాబట్టి ఊరు చెరువు ఊరికే ఉండాలని అని గ్రామ ప్రజలు కోరడం జరిగింది గ్రామపంచాయతీ తీర్మానం త్వరలో ఇవ్వగలము ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు

## మండలాల వారిగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది



**అక్షర రేఖ ప్రతినిధి కోటగిరి గైని శంకర్** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో బాన్సువాడ నియోజక వర్గంలోని 66 మంది ముఖ్యమంత్రి సహాయ నిది లబ్ధిదారులకు రూ 23,25,500/- ల చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు పాల్గొన్న బాన్సువాడ నియోజక వర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు. మండలాల వారిగా లబ్ధిదారుల వివరాలు....?? బాన్సువాడ గ్రామీణ మండలం 12 మంది లబ్ధిదారులకు రూ 3,39,500/- ??బాన్సువాడ మున్సిపాలిటీ 13 మంది లబ్ధిదారులకు రూ 6,03,000/-?? బీర్కూర్ మండలం ఇద్దరు లబ్ధిదారులకు రూ 45,000/- ??నసురుల్లబాద్ మండలం 08 మంది లబ్ధిదారులకు రూ 2,47,000/- ??మొస్రా మండలం ఒక్క లబ్దిదారునికి రూ 38,000/- ??చందూర్ మండలం 5 గురు లబ్ధిదారులకు రూ 1,67,000/- ??వర్ని మండలం 06 మంది లబ్ధిదారులకు రూ 2,69,500/- ??రుద్రూర్ మండలం ఒక్క లబ్ధిదారునికి రూ 11,000/- ??కోటగిరి మండలం 9 మంది లబ్దిదారులకు రూ 3,31,500/- ?? పోతంగల్ మండలం 08 మంది లబ్ధిదారులకు రూ 2,14,000/- ?? మొత్తం నియోజక వర్గం లో 66 మంది లబ్ధిదారులకు రూ 23,25,500/-

## బిజెపి సమావేశం



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి జూలై 18** బీజేపీ కుటుంబ సభ్యులకు నమస్కారంలి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ నెల 29 వ తేదీ (శనివారం) రోజున బీజేపీ జిల్లా కార్యాలయంలో రాబోయే స్థానిక ఎన్నికల పై కార్యశాల నిర్వహించడం జరుగుతుంది. కావున బీజేపీ రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల నాయకులు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు, స్థానిక ఎన్నికల మండల కన్వీనర్ లు, ప్రభారీలు, అందరూ తప్పక హాజరు కాగలరని మనవి. సమయం: ఉదయం 10 గంటలకు స్థలం: బీజేపీ జిల్లా కార్యాలయం ఇట్లు నీలం చిన్న రాజులు కామారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు.

## కామారెడ్డి లో సమావేశాలు



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి జూలై 18** రోగులకు మెరుగైన వైద్యం అందించాలి నవోదయకు ఎంపికైన విద్యార్థుల జాబితా విడుదల జిల్లా కామారెడ్డి పెద్దపులి కాదది.. చిరుతే.. పెద్దపులి కాదది.. చిరుతే.. కామారెడ్డిజి పెద్దపులి కాదది.. చిరుతే.. పెద్దపులి కాదది.. చిరుతే.. కామారెడ్డి: రామారెడ్డి మండలం గోకుల్ తండాలో పెద్దపులి సంచారం వార్తలపై అటవీ శాఖ అధికారులు స్పందించారు. ఆవుపై దాడి చేసింది పెద్దపులి కాదని.. చిరుత అని తేల్చారు. ఈ మేరకు ఆవు కోసం తిరిగి వచ్చి ట్రాక్ కెమెరా కు చిక్కిన ఫోటోలు మీడియాకు విడుదల చేశారు. అలాగే దాడి చేసింది ఆవుపై కాదని, లేగ దూడపై అని వివరించారు. శుక్రవారం లేగ దూడకు పోస్టుమార్టం నిర్వహించిన అధికారులు వైకుంఠ దామం పక్కనే అంత్యక్రియలు పూర్తి చేశారు. ఆవుల మందపై దాడి.. గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో చిరుత పులి వచ్చి ఆవుల మందపై దాడిచేసి లేగ దూడను చంపేసింది. ఆవుల మంద వద్దనే ఉన్న బాధిత కుటుంబ సభ్యులు గట్టిగా అరవడంతో లేగదూడను తినకుండానే చిరుత పారిపోయింది. వెంటనే ఈ విషయాన్ని కుటుంబసభ్యులు అధికారులకు తెలపడంతో అటవీ అధికారులు వచ్చి ఆవుల మందను ఇతర చోటకు తరలించి లేగ దూడను అక్కడే ఉంచి ట్రాక్ కెమెరాలను అమర్చారు. మహారాష్ట్ర తీర్థయాత్రకు ఆర్టీసీ టూర్ ప్యాకేజీ రాత్రి మరోసారి వచ్చిన పులి.. రాత్రి మరోసారి వచ్చిన చిరుతపులి లేగ దూడను లాక్కెళ్లి 70 శాతం తినేసి కళేబరాన్ని వైకుంఠ దామంకు కొద్దిదూరంలో వదిలేసి వెళ్లిపోయింది. ఉదయం ఫారెస్ట్ అధికారులు ట్రాక్ కెమెరా చెక్ చేయగా లేగ దూడను లాక్కెళ్తున్న దృశ్యాలు కెమెరాలో రికార్డయ్యాయి. దాంతో లేగ దూడపై దాడి చేసింది చిరుత పులి అని, పెద్దపులి కాదని నిర్ధారించుకున్న అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. జాడ కోసం 26 ట్రాక్ కెమెరాలు మరోవైపు రెడ్డిపేట స్కూల్ తండా అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం కలకలం రేపింది. వారం రోజులుగా అధికారులు పెద్దపులి జాడ కోసం అడవిని జల్లెడ పడుతున్నారు. నాలుగు బృందాలు పులి వేటలో నిమగ్నమై ఉన్నాయి. మెదటి రోజు పులి జాడ కనుక్కునేందుకు 6 ట్రాక్ కెమెరాలు అమర్చారు. ప్రస్తుతం వాటి సంఖ్యను పెంచారు. శివారు అటవీ ప్రాంతంలో మొత్తం 26 ట్రాక్ కెమెరాలు అమర్చినట్టు అధికారులు తెలిపారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలి క్రీడలుజి లగాన్ షాట్ని దింపేశాడుగా.. ఈ షాట్ చూస్తే పడిపడి నవ్వుకుంటారు..! అక్షరటుడే, వెబ్?డెస్క్ ఇంగ్లాండ్ లో జరుగుతున్న విటాలిటీ బ్లాస్ట్ 2025 టీ20 లీగ్లో మిడిలెసెక్స్ ఆటగాడు...5:12 సాంకేతిక విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత సాంకేతిక విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని ఎమ్మెల్యే... 5:08 ముందే పసిగడితే క్యాన్సన్? నుంచి తప్పించుకోవచ్చు వ్యాధి లక్షణాలను ముందే పసిగడితే క్యాన్సర్ నుంచి తప్పించుకోవడం...4:56 బిజినెస్? పతంజలి ఫుడ్స్ బంపర్ ఆఫర్.. ఒక్కో షేరుకు 2 షేర్లు ఫ్రీ! అక్షరటుడే, వెబ్?డెస్క పతంజలి గ్రూపునకు చెందిన పతంజలి ఫుడ్స్బంపర్ ఆఫర్ ఇవ్వనుంది. తన కంపెనీలో... క్రీడలు లగాన్ షాట్ని దింపేశాడుగా.. ఈ షాట్ చూస్తే పడిపడి నవ్వుకుంటారు..! అక్షరటుడే, వెబ్?డెస్క ఇంగ్లాండ్ లో జరుగుతున్న విటాలిటీ బ్లాస్ట్ 2025 టీ20 లీగ్లో మిడిలెసెక్స్ ఆటగాడు... 18, 2025 5:12 జూఎ నిజామాబాద్? సాంకేతిక విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత సాంకేతిక విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని ఎమ్మెల్యే... 5:08 ముందే పసిగడితే క్యాన్సన్? నుంచి తప్పించుకోవచ్చు అక్షరటుడే, నిజామాబాద్ సిటీ వ్యాధి లక్షణాలను ముందే పసిగడితే క్యాన్సర్ నుంచి తప్పించుకోవడం...

అక్షర రేఖ

శనివారం 19 జూలై 2025

# ఆర్పీలను వేధిస్తున్న వెన్న కవిత

ఆర్పీలను వేధిస్తున్న టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు వెన్న కవితపై చర్యలు తీసుకోవాలి

శ్రీనిధి నుండి వస్తున్న ఇన్సెట్ యు భానుపూరి అకౌంట్లో పడటం వాస్తవం కాదా

సంఘ సభ్యురాళ్ళు, అధ్యక్షులు,ఆర్పిలు

**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** సూర్యాపేట జిల్లా కేంద్రంగా మెప్మాలో పనిచేస్తున్న ఆర్పి లను అనేక రకాలుగా ఇబ్బందులు గురిచేస్తున్న టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు వెన్న కవితపై చర్యలు తీసుకోవాలని సంఘ సభ్యురాళ్ళు అధ్యక్షులు ఆర్పీలు అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ మెప్మా పరిధిలో మూడు టిఎల్ఎఫ్ లో ఒకటి భానుపూరి,స్వర్ణ భారతి, స్ఫూర్తి ఈ మూడు టిఎల్ఎఫ్ లు ఉండగా ఇందులో ఓబీల స్ఫూర్తి స్వర్ణ భారతి రెండు టీ ఎల్ ఎఫ్ లలో మూడు సంవత్సరాలకు ఒకసారి ఓబిలా మార్పిడి జరగాలి కానీ భానుపూరి టిఎల్ఎఫ్ లో వెన్న కవిత కు ఓబీల మార్పిడి జరగకపోగా సర్క్యులర్ ప్రకారం ఇలాంటి రూల్స్ వర్తించక పోవడానికి కారణాలు ఏమిటని సంఘ సభ్యురాళ్ళు అధ్యక్షులు ఆర్పీలు ఆరోపిస్తున్నారు. మరియు అధ్యక్షులు ఆర్పీలు సంఘ సభ్యురాలు జిల్లా కలెక్టర్ కి సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ గారికి వెన్న కవితను టిఎల్ఎఫ్ ల నుండి తొలగించాలని పలుమార్లు వినతిపత్రం అందజేశారు. కానీ అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోగా 13 సంవత్సరాల నుండి అధ్యక్షురాలుగా ఆధిపత్యం కొనసాగిస్తూ అంతేకాకుండా ఆమెకు రాజకీయ అండదండలతో చలామణి అవుతూ శ్రీనిధిలో ఒక ఎస్ ఎల్ ఎఫ్ కు 50 లక్షల నుండి 60 లక్షల వరకు మహిళా సంఘాలకు అప్పులు ఇప్పియడం జరుగుతుంది ఒక్కొక్క ఎస్ఎల్ఎఫ్ కు ఇన్సెట్ యు 60 వేల నుండి 70 వేల రూపాయలు వస్తున్నాయి ఈ వచ్చిన రూపాయలు ఎస్ఎల్ఎఫ్ లో రాకుండా చేస్తూ భానుపూరి టిఎల్ఎఫ్ లో మాత్రమే ఈ రూపాయలు పడుతున్నాయని అధ్యక్షులు ఆర్పీలు ఆరోపిస్తూ ఉండగా భానుపూరి వెన్న కవిత అధ్యక్షురాలు శ్రీనిధి బోర్డు మెంబర్ అని చెప్పుకుంటూ 13 సంవత్సరాల నుండి అధ్యక్షురాలుగా ఆమెనే కొనసాగుతూ ఒక్క ఎస్ఎల్ఎఫ్ లోకి అమౌంట్ రాకుండా చేస్తూ ఆర్పీలపై ఆధిపత్యం చెలాయిస్తున్న వెన్న కవిత భానుపూరి టిఎల్ఎఫ్ లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఉండగా ఒక ఓసి అయినటువంటి వెన్న కవిత అధ్యక్షురాలుగా కొనసాగిస్తు ఆర్పీలను భయభ్రాంతులకు గురి చేస్తూ చర్యలు తీసుకోవాలని అధ్యక్షులు ఆర్పీలు ఆరోపిస్తున్నారు. మరియు ఆర్పీ కానటువంటి కోనే మంజులానే మహిళ 15 సంవత్సరాల క్రితం శ్రీనిధిలో నాలుగు లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని అప్పు కట్టని యెడల తిరునగర్ గీతాదేవిని ఆర్పీగా ఆమె స్థానంలో కొనసాగించారు. మంజుల అనే మహిళను అప్పు కట్టమని అడిగితే టిఎంసి శ్వేతపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ఆర్పీలతో



ప్రాణాహాని ఉందని చెప్పడం అవాస్తమని అధ్యక్షులు ఆర్పీలు ఆరోపిస్తూ మంజుల అనే మహిళను బెదిరించినట్లు ఏమైనా ఆధారాలు ఉంటే తీసుకొని రావాలని కోరుతూ ఇలాంటి ఆర్పీలపై వేయడం ఎంతో దుర్మార్గమని ఇలాంటి కోనే మంజుల పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్,ఎస్పీ,డిఎస్పి, టౌన్ సిఐ,మున్సిపల్ కమిషనర్, లను సంఘ సభ్యురాళ్లు అధ్యక్షులు ఆర్పీలు కోరారు.

# ప్రాథమిక ఆర్యోగ కేంద్రాల్లో ప్రసవాలు జరగాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అవసరమైన మందులు ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండాలి

వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాల

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్ష రేఖ న్యూస్ జులై 18** కామేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు, లో రిస్క్ కేసుల ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్, కామేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, ఇన్ పేషంట్ వార్డ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డులో జ్వరంతో చికిత్స పొందుతున్న సోహాయిల్ తో కలెక్టర్ ఆరోగ్య పరిస్థితి, కేంద్రంలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏఏ ఫార్మాసిట్ లు ఎంత మంది, సిబ్బంది ఎంత మంది ఉంది అడిగి తెలుసుకున్నారు. ఇడిడి క్యాలండర్ గురించి అడిగి అప్ డేట్ చేయక పోవడంతో వెంటనే చేయాలన్నారు. స్టాఫ్ టూర్ ప్రోగ్రామ్స్ ఖచ్చితంగా నమోదు చేయాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పిదపనే టూర్ ప్రోగ్రామ్స్ లో నమోదుచేసి వెళ్లాలని అన్నారు. ఏఎన్సి రిజిస్టర్ తనిఖీ చేసి, ఎంసిహెచ్ పోర్టల్ లో అప్ డేట్ చేయాలన్నారు. గర్భిణులకు అందించు వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో లేబర్ రూమ్, సిబ్బంది అందుబాటులో ఉన్నందున సాధారణ ప్రసవాలు, లో రిస్క్ కేసులు చేపట్టాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 13 సబ్ సెంటర్లు, 64 మంది ఆశాలు ఉన్నారని, ఇడిడి ప్రకారం గర్భిణులను ఫాలో అప్ చేయాలన్నారు. ప్రసవాలు కనీసం 30 జరగాలన్నారు. అనంతరం పశు వైద్యశాల వద్దకు వెళ్లి, చికిత్స కు వచ్చిన మేకలను కలెక్టర్ పరిశీలించారు. సోమాటైటిస్ తో మందులు సరఫరా కావాలన్నారు. భవనం శిథిలావస్థకు చేరినందున పీఆర్ ఇంజనీరింగ్ శాఖతో ఎస్టిమేట్ వేసి,



ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అక్కడ ఉన్న వారితో కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని గేదెలు ఉన్నవి, ఎంత పాల ఉత్పత్తి జరుగుతుంది, పాలు ఎక్కడ అమ్ముతున్నది అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా చేస్తామని, బిల్లులు ప్రతి సోమవారం ఖాతాలో జమచేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ తనిఖీల సందర్భంగా వైద్యాధికారిని డా. శిరీష, పశు వైద్య అధికారి డా. జి. నాగులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## జర్నలిజంలో చారిత్రాత్మక మార్పులు.

జర్నలిస్టుల శిక్షణ శిబిరం లో వక్తలు.




**అక్షర రేఖ న్యూస్, జూలై 18, సిద్దిపేట ప్రతినిధి.** ఆధునిక యుగం జర్నలిజంలో చరిత్రాత్మకమైన మార్పులు వస్తున్నాయని మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శు క్రవారం నాడు సిద్దిపేట లోని విపంచి కళా వేదిక లో పాత్రికేయులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు, సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తలు సేకరణ సులభం అవుతుంది తెలిపారు, పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలని, తెలుగు వార్తలను సులువైన భాష లో వ్రాయాలని అనే అంశంపై సెమినార్ వర్క్ షాప్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ, రాజకీయ రంగంలోనైనా, మీడియా రంగంలో అయినా, ఇతర ఏ రంగంలోని వారు అయినా ప్రతినిత్యం సామాజిక మార్పులకు, అవసరాలకు అనుగుణంగా మనల్ని మనం తీర్చిదిద్దుకోవాలని అన్నారు. జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో పర్యటించి అనేక వార్తలను సేకరించి, అధికారులతో ధృవీకరించుకొని, క్రోడీకరించి వార్తలను విడుదల చేస్తారన్నారు. ఆయా వార్తలు ప్రజల్ని ప్రభావితం చేస్తాయన్నారు. జర్నలిస్టులు శిక్షణ ద్వారా నైపుణ్యాలు పొంది ప్రజల మనన్నలను పొందేలా జర్నలిస్టులు ప్రతి విషయాన్ని విపులీకరించి సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో వార్తలు రాయాలన్నారు. సమాజంలో యువత బెట్టింగ్, డ్రగ్స్ బారినపడి చెడిపోతున్నందున దానిని నిర్మూలించడానికి పరిశోధనాత్మక వార్తలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో మైక్రో ఫైనాన్స్ ఆగడాలు ఎక్కువ వారి వేధింపులను తట్టుకోలేక బాధితులు అనేక అవస్థలు అవమానాలు చివరికి ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయి అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి సీనియర్ జర్నలిస్ట్, ఆర్టిఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి, వార్త కథనాలు ప్రత్యేక కథనాలు అనే అంశంపై దిశా ఎడిటర్ మార్కండేయ, భాషా తప్పుఒప్పులు, దిద్దుబాటు అనే అంశంపై విశాలాంధ్ర ఎడిటర్ ఆర్.వి రామారావు బోధించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# మహాసభలలో భవిష్యత్తు కార్యాచరణ

-మధిరలో రెండు రోజుల పాటు సిపిఐ జిల్లా మహాసభలు

-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జులై 18** ఖమ్మం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా మహాసభలు ఈనెల 19, 20 తేదీల్లో మధిరలో జరగనున్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. మహాసభలలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. శుక్రవారం జిల్లా కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు, పూర్తి కాలపు కార్యకర్తల సంయుక్త సమావేశం రాష్ట్ర సమితి -సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సురేష్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా గ్రామ, మండల మహాసభలను పూర్తి చేసుకుని మధిరలో జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 600 మంది ప్రతినిధులు హాజరయ్యే మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు -పువ్వాడ నాగేశ్వరరావు, ఎంఎల్సి నెల్లికంటి సత్యం, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు హాజరుకానున్నట్లు సురేష్ తెలిపారు. కేంద్రంలోని బిజెపి రైతులు, వ్యవసాయ, కార్మికులకు సంబంధించి వివక్ష పూరిత వైఖరిని అవలంభిస్తుందన్నారు. ప్రశ్నించే హక్కును, జీవించే హక్కును హరించే క్రమంలోనే నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చిందన్నారు. దేశ ప్రజల కంటే మత ప్రయోజనాలే మోడీ సర్కార్కు ప్రధానంగా మారాయని సురేష్ ఆరోపించారు.




మతతత్వ కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు మహాసభలో కార్యచరణ రూపొందిస్తామని సురేష్ తెలిపారు. మావోయిస్టుల సాయుధ పోరాటాన్ని సాకుగా చూపి అమాయక ఆదివాసీలను కాల్చి చంపడాన్ని సిపిఐ వ్యతిరేకిస్తుందని అదే సమయంలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ అహంకార పూరిత ప్రకటనలను సైతం ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆశలకు అనుగుణంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం లేదని సురేష్ తెలిపారు. ఆరు గ్యారెంటీలను తక్షణం అమలయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. రైతాంగ, కార్మిక, మహిళ, యువత, విద్యార్థి సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని తదనుగుణంగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని -సురేష్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ సత్తా చాటాలి

ముఖ్య అతిథిగా ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి



**తరిగోప్పుల: జనగామ జిల్లా ( అక్షర రేఖ ) జూలై : 18** తరిగోప్పుల : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బా రా స నాయకులు కార్యకర్తలు సత్తా చాటాలని ఎన్నికల క్లస్టర్ ఇన్చార్జులు, ఉడుగుల కిష్టయ్య, మరియు మామిడాలా రాజు, అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. తరిగోప్పుల మండల పరిధిలోని బొంతగట్ట నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు రవి, బొత్తలపర్రె గ్రామ శాఖ అధ్యక్షుడు జూలం, జాల్బాయి తండ అధ్యక్షుడు కాపూర్య, మరియు బొజ్య తండ దేవ, గ్రామాల అధ్యక్షుల ఆద్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. క్లస్టర్ ఇంచార్జ్ మాట్లాడుతు స్థానిక ఎన్నికలకు ప్రతి నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి. పలు విషయాలపై చర్చించుకోవాలి. ఆరు గ్యరంటిల పేరుతో ప్రజలను మోసం చేసిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థిని గెలిపించుకునేందుకు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం బి ఆర్ ఎస్ అధ్యక్షులు పింగిలి జగన్మోహన్ రెడ్డి,అధికార ప్రతినిధి చిలువేరు లింగం,మాజి జడ్పీటీసీ వెంకట్ రెడ్డి,మాజి ఎంపీపీ సుదర్శన్,మాజి సర్పంచులు ఇరుమాళ్ళ రాజయ్య,భూక్యా రవి, రాజు,ఉపసర్పంచ్ అంజి, నాయకులు ఏడేళ్ళి శ్రీనివాస్ రెడ్డి,మాజి ఎంపీటీసీ తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్,బోంతగట్టు నాగారం, బోత్తలాపర్రె, జల్బాయ్ తండా, బోజ్యాతండా గ్రామ నాయకులు కమరియు తరిగొప్పుల మండలం బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కొండ కుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కోటగిరి లైన్స్ క్లబ్ డైమండ్ ఆధ్వర్యంలో ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ




**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి కోటగిరి గైని శంకర్** కోటగిరి మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్ ఆధ్వర్యంలో ఎనర్జీ కూల్డ్రింక్స్ ను శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది మండల కేంద్రంలోని బీడీ కారా?నాలో మహిళలకు ఎనర్జీ కూల్ డ్రింక్స్ ను అందించారు అలాగే బస్టాండ్ ప్రాంతంలో ఆటో డ్రైవర్లకు హమాలీ కార్మికులకు ఎనర్జీ డ్రింక్స్ ను అందించడం జరిగింది లైన్స్ క్లబ్ పంపిణీ చేసిన డ్రింక్స్ ను అందజేసినట్లు లైన్స్ క్లబ్ కోటగిరి డైమండ్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్ అధ్యక్షులు తెల రవికుమార్ హనుమంతరావు పటేల్ కోయుగూరు శ్రీకాంత్ మహమ్మద్ అలీ దామరంచ సంతోష్ వడ్ల ఉమాకాంత్ రఘువీర్ కిషన్ గోండా బర్ల అర్పిత్ కుమ్మరి హనుమాన్లు కుమ్మరి నాని మహిళలు పాల్గొన్నారు

## చలో గన్ పార్క్ నువిజయవంతం చేద్దాం జూలై 22.



**అక్షర రేఖ న్యూస్, జూలై 18, సిద్దిపేట ప్రతినిధి.** సిద్దిపేట ఉమ్మడి జిల్లా ఛైర్మెన్ డాక్టర్ పె టం స్వామి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బాసముగారి వంశీధర్ జూలై 22 న ఛలో గన్ పార్క్ హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు . 18-7-2025 శుక్రవారం రోజు 2:00 గంటలకు తెలంగాణ ప్రధాన కార్యాలయం నందు జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తేదీ 22- 7- 2025 మంగళ వారం రోజున మధ్యాహ్నం 1:00 గంటలకు హైదరాబాద్ లోని గన్ పార్క్ నందు జరుగు సమావేశమునకు 33 జిల్లాల ఉద్యమకారులు ఉద్యమ కళాకారులు కళాకారిణిలు కవులు రచయితలు, సాహితీవేతలు వివిధ జిల్లాల అధ్యక్షులు కన్వీనర్లు మండలాల అధ్యక్షులు కన్వీనర్లు మహిళా కళాబృందాల అధ్యక్షురాలు మహిళా కళాకారిణీలు ఉద్యమా నాయకులు గాయకురాళ్లకు ఇదే మా ఆహ్వానంగా భావించి పాల్గొనవలసిందిగా తెలియజేస్తూ కళాకారుల కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయనైనది. కళాకారులు విజయవంతం చేయుటకు వివిధ జిల్లాల అధ్యక్షులు కన్వీనర్లు మండలాల అధ్యక్షులు ప్రతి ఒక్కరు పూర్తి బాధ్యతలు తీసుకొని అందరూ పాల్గొనుటకు కృషి చేయవలసిందిగా కోరుచున్నాము.

## జర్నలిస్టులకు బీమా సౌకర్యం కల్పిస్తా ఎమ్మెల్యే హరీశ్ రావు.




**అక్షర రేఖ న్యూస్, జూలై 18, సిద్దిపేట ప్రతినిధి.** జర్నలిస్ట్ లకు సొంత డబ్బులతో రూ. 10లక్షల సౌకర్యం కల్పిస్తానని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు . శుక్రవారం జిల్లా కేంద్రంలోనీ విపంచి కళ నీలయంలో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల పునఃస్చరణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు . జర్నలిస్ట్ లు ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లను కంట్రోల్ చేసే విధంగా కృషి చేయాలి అని సూచించారు. ఉచిత బస్ సౌకర్యం కల్పించే విధంగా అసెంబ్లీ లో చర్చిస్తామన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు సువర్ణావకాశం

దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం



**కామారెడ్డి ( అక్షర రేఖ) జూలై : 18** మాచారెడ్డిమండల కేంద్రం ఎంపిడివో కార్యాలయంలో గ్రామీణ నిరుద్యోగ యువత యువకులకు నైపుణ్యం కల్పించడం, కనీస వేతనం లక్ష్యంగా పెట్టుకుని, గ్రామీణ జీవనోపాధిని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వ చేపట్టిన, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం, మండల ఎంపిడివో కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ క్రమంలో ఎంపిడివో మరియు ఎంపీవో మాట్లాడుతు మండలంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువతీ యువకులు ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్, కొరకు 18 నుండి 25 సంవత్సరాల లోపు అవివాహితులు అయి ఉండాలి అన్నారు. అందుకుగాను కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఈ జీ ఎం ఎం శాఖల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యునికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ మరియు లాజిస్టిక్స్, రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు, కల్పిస్తారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం మరియు వసతి గల యునిఫామ్స్, రూ. 3000 భ్రతి అందించడానికి కేంద్ర ప్రభుత్వంచే ధృవీకరించబడిన సర్టిఫికెట్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మరియు రాష్ట్ర ప్రభుత్వం ఈ జీ ఎం ఎం ఇవ్వడం జరుగుతుంది. శిక్షణ అనంతరం హైదరాబాదులో ప్రముఖ కార్పొరేషన్ కంపెనీల యందు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది అన్నారు. అభ్యర్థులు తమ యొక్క విద్యార్హత ధృవీకరణ పత్రాలు, రేషన్ కార్డు, మరియు ఆధార్ కార్డు లను నిరుద్యోగ యువతీ యువకులు మండల ఎంపిడివో కార్యాలయము నందు హాజరు పర్చగలరని చెప్పారు. ఈ కార్యక్రమం మండల ఎంపిడివో మరియు ఎంఇఓ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ అధికారులు గ్రామాల కార్యదర్శులు, కరోబర్లు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharareкhadaily@gmail.com